www.vishalabharati.com
epaper.vishalabharati.com

బుధవారం, హైదరాబాద్,
14 జూన్ 2023
సంపుటి: 1, సంచిక: 234

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## ఉత్తర భారతదేశంలో భూ ప్రకంపనలు

- ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో భూకంపం
- రిక్టర్ స్కేల్‌పై 5.4 తీవ్రత నమోదు

**విశాలభారతి స్టేట్ బ్యూరో :** ఉత్తర భారత దేశంలో స్వల్పభూకంపం సంభవించింది. దేశ రాజధాని ఢిల్లీ సహా పలు ప్రాంతాల్లో ఉన్నట్టుండి భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీ, చండీగఢ్, పంజాబ్ సహా పలు రాష్ట్రాల్లో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 5.4 తీవ్రత నమోదైంది. జమ్మూకశ్మీర్‌లోనూ భూకంపం సంభవించినట్లు అధికారులు గుర్తించారు. జమ్మూకాశ్మీర్‌లోని కిష్ట్వార్ కు 30 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిసింది. దీని ప్రభావం వల్లే ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం సంభవించిందని నిపుణులు తెలిపారు.


## రైతులకు సంకెళ్లు వేయించిన దుర్మార్గుడు




**హైదరాబాద్-, విశాల భారతి:** రీజనల్ రింగ్ రోడ్డు కోసం కొన్ని మాసాలుగా భూములు తీసుకుంటున్నారు.భూసేకరణ పేరుతో బలహీన వర్గాలు, హరిజన, దళితుల భూములను బలవంతంగా తీసుకుంటున్నారు,గవర్నమెంట్ భూములు తీసుకోకుండా రైతుల దగ్గర ఉన్న ఎకరం, రెండు ఎకరాల భూమిని గుంజుకుంటున్నారు. తాతముత్తాతల నుంచి వారసత్వంగా వస్తున్న కొద్దిపాటి భూమి పోతోందన్న బాధతో భువనగిరి, రాయగిరి, ఇంకా మిగిలిన గ్రామాల రైతులు పోరాటం చేస్తున్నారు. శాంతియుతంగా ధర్నాలు, నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. అయినా, కొందర్ని అరెస్ట్ చేశారు. జైలుకు పంపారు.భువనగిరి జిల్లా సెషన్స్ కోర్టు వారికి బెయిల్ మంజూరు చేసింది. అయితే కోర్టుకు తీసుకొచ్చే క్రమంలో రాయగిరి రైతులకు బేడీలు వేశారు. ఇది చూసి కళ్లలో నీళ్లు తిరిగాయి,భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా బరువెక్కిన గుండెతో మాట్లాడుతున్నా.ఇది మంచి పద్ధతి కాదు,రైతుల కోసం అంత చేస్తా.. ఇంత చేస్తున్నా అని చెప్పుకుంటున్న కేసీఆర్ దీనిపై ఏం సమాధానం చెప్తారాణి ఆగ్రహం వ్యక్తంచేస్తు,రైతులకు సంకెళ్లు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దీనికి సంబంధించిన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, కేసును బేషరతుగా ఉపసంహరించుకోవాలి ప్రభుత్వ భూమి ఉంచుకుని.. రైతుల నుంచి భూమి లాక్కోవడం కరెక్ట్ కాదు అని అన్నదాతలకు సంకెళ్లు వేయడం రాష్ట్ర రైతాంగాన్ని అవమానించడమే దుయ్యబట్టారు.అన్నం పెట్టే రైతులకే సంకెళ్లు వేయడాన్ని భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.రాయగిరి ట్రిబుల్ ఆర్ రైతులకు సంకెళ్లు వేయడం కేసీఆర్ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు.

## అంతా అబద్ధం

### భారత ప్రభుత్వంపై ట్విట్టర్ మాజీ సీఈఓ సంచలన వ్యాఖ్యలు
### మోడీ ప్రభుత్వం నుంచి ఒత్తిడి ఎదురైందని ఆరోపణలు
### ట్విట్టర్‌ను మూసివేస్తాం, రైడ్ చేస్తాం అని బెదిరించారని వ్యాఖ్య
### జాక్ డోర్సే వ్యాఖ్యలను ఖండించిన కేంద్రమంత్రి



**హైదరాబాద్ స్టేట్ బ్యూరో:** సాగు చట్టాల ఆందోళనలు జరిగిన సమయంలో భారత ప్రభుత్వం తమపై ఒత్తిడి తెచ్చిందంటూ ట్విట్టర్ సహ వ్యవస్థాపకుడు, మాజీ సీఈఓ జాక్ డోర్సే చేసిన ఆరోపణలను కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. డోర్సే ఆరోపణల్లో ఏ మాత్రం వాస్తవం లేదని, ఆయన చెప్పిందంతా పచ్చి అబద్ధం అని అన్నారు. ఆయన హయాంలో ట్విట్టర్, భారత చట్టాలను అనేకసార్లు ఉల్లంఘించిందని స్పష్టం చేశారు. 20202022 మధ్య పదేపదే నిబంధనలను అతిక్రమించారని వెల్లడించారు. జూన్ 2022 తర్వాతే ట్విట్టర్ భారత నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవడం ప్రారంభించిందని అన్నారు. డోర్సే ఆరోపించినట్లుగా ఎవరిపైనా తనిఖీలు చేయలేదని, ట్విట్టర్‌ను మూసివేయను లేదని స్పష్టం చేశారు. భారత సార్వభౌమత్వాన్ని అంగీకరించడానికి డోర్సే హయాంలోని ట్విట్టర్ విముఖత వ్యక్తం చేసిందని తెలిపారు.

**డోర్సే ఏమన్నారంటే..?**

సాగు చట్టాల ఆందోళనలు జరిగిన సమయంలో భారత ప్రభుత్వం తమపై ఒత్తిడి తీసుకొచ్చిందంటూ ఓ టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జాక్ డోర్సే ఆరోపించారు. ఏ ప్రభుత్వం నుంచైనా మీకు ఒత్తిడి ఎదురైందా అని ప్రశ్నించగా.. ఆయన భారత్‌ను ఉదాహరణగా చెప్పారు. ఢిల్లీ రైతుల ఉద్యమం సమయంలో మోడీ సర్కారు నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురైందని, రైతులు, జర్నలిస్టుల అకౌంట్లను బ్లాక్ చేయాలంటూ అభ్యంతరాలు పెట్టారని వెల్లడించారు. అలా చేయకపోతే తమ ఆఫీసులను మూసివేస్తామని కూడా బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపించారు. ఆఫీసులపై రైడ్ చేస్తాం, ఉద్యోగులను అరెస్ట్ చేస్తాం అంటూ బెదిరింపులు వచ్చాయని చెప్పుకొచ్చారు. డోర్సే ఇంటర్వ్యూకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. డోర్సే వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు కేంద్రప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి.

## సొమ్ము కేంద్రానిది.. సోకు మీదా?

- మీరు జాప్యం చేస్తూ మాపై నిందలు వేస్తరా
- సిగ్గులేకుండా మా ఘనతేనంటూ గొప్పలు చెప్పకుంటున్నరు
- ఆమోదం పొంది 7 నెలలైనా పనులెందుకు కేటాయించలేదు?
- రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బండి సంజయ్ ధ్వజం



**విశాల భారతి - హైదరాబాద్ :** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని తీగలగుట్ట సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) నిర్మాణానికి సంబంధించి టెండర్లు ఖరారైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఘనతగా చెప్పుకుంటూ సీఎంకు పాలాభిషేకం చేయడాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ తప్పుపట్టారు. ఆర్వోబీ కేంద్రం ఆమోదం తెలిపి 7 నెలలైనా ఇంతవరకు ఎందుకు టెండర్ పనులను ఖరారు చేయలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆర్వోబీకి కేంద్రమే నిధులిస్తోందని బండి సంజయ్ క్లారిటీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేసి తమపై నిందలు వేస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కేంద్ర నిధులతో ఆర్వోబీని నిర్మిస్తూ.. కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఆర్వోబీ నిర్మాణానికయ్యే మొత్తం వ్యయం రూ. 126 కోట్ల 74 లక్షల రూపాయలను కేంద్రమే చెల్లించేందుకు అంగీకరించిన విషయం నిజం కాదా? అని ప్రశ్నించారు. ఆర్వోబీ నిర్మాణ పనులను ప్రారంభించి తొందరగా పూర్తి చేయాలని అనేకమార్లు తాను ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం వాస్తవం కాదా? అని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన లేఖలను మీడియాకు విడుదల చేశారు. 'ఆర్వోబీ నిర్మాణానికయ్యే ఖర్చులో 80 శాతం వాటా చెల్లించడానికి తొలుత అంగీకరించింది మీరే. ఆ తరువాత మాట తప్పింది మీరే.' అని బండి విమర్శించారు. కేంద్రమే నిర్మాణ వ్యయం మొత్తాన్ని భరించేందుకు సిద్ధమై ఆమోదం తెలిపినా పనులను ప్రారంభించకుండా జాప్యం చేసింది రాష్ట్ర ప్రభుత్వమేనని మండిపడ్డారు. తిరిగి కేంద్రం వల్లే జాప్యమవుతోందంటూ కేంద్రంపై నిందలేస్తారా? అంటూ బీఆర్ఎస్ నేతలను నిలదీశారు. సొమ్ము కేంద్రానిదైతే..సోకు బీఆర్ఎస్ నేతలది అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటూ పాలాభిషేకాలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఆర్వోబీ నిర్మాణం విషయంలో జరుగుతున్న జాప్యానికి తామే కారణమంటూ ముక్కు నేలకు రాసి కరీంనగర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు వెంటనే పనులు తొలగించాలని కోరారు.



## తల్లిని హత్య చేసి.. సూట్‌కేసులో కుక్కి

- బెంగుళూరులో దారుణ హత్య కలకలం
- అత్తతో తల్లి గొడవ పడుతోందని హత్య చేసిన కూతురు
- పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయింది

హైదరాబాద్ స్టేట్ బ్యూరో: ఇటీవల కాలంలో హత్యలు చాలా కామన్ అయిపోయాయి. ఈగను, గోమను చంపినట్టు చంపేస్తున్నారు. చిన్న చిన్న గొడవలకే కూడా హత్యకు పాల్పడుతున్నారు. తాజాగా ఓ కూతురు తన తల్లినే హత్య చేసింది. మృతదేహాన్ని సూట్‌కేసులో కుక్కి, పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయింది. తన అత్తతో తల్లి రోజూ గొడవ పడుతోందంటూ హత్య చేసినట్లు తెలిపింది. ఈ ఘటన బెంగుళూరులో చోటుచేసుకుంది. సోమవారం మధ్యాహ్నం 1 గంటల సమయంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన సోనాలి (35) అనే ఫిజియోథెరపిస్ట్ తన తల్లి మృతదేహాన్ని ఓ సూట్‌కేసులో కుక్కి తన స్కూటర్‌పై పోలీస్ స్టేషన్‌కు తీసుకుని వచ్చింది. సూట్‌కేసులో శవాన్ని చూసి పోలీసులు షాక్ అయ్యారు. తల్లి బీవాపాల్‌తో కలిసి బెంగుళూరులోని మైకో లేఅవుట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోనాలి నివసిస్తోంది. ఇక తల్లి ఎందుకు మరణించిందో చెప్పిన కారణం విని పోలీసులు అవాక్కయ్యారు. తన తల్లి తరచూ తన అత్త, భర్తలతో గొడవ పడుతూ ఉంటుందని, అందుకే నిద్ర మాత్రలు తినిపించి చంపేశానని ఒప్పకుంది. దీంతో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని విచారణ నిర్వహిస్తున్నారు.

## లీగల్ నోటీసులు వెనక్కి తీసుకో..

### లేకుంటే సివిల్, క్రిమినల్ చర్యలు
### ఐఏఎస్ అరవింద్ నోటీసులపై రేవంత్ రెడ్డి ఫైర్
### అరవింద్ పొలిటికల్ ఐఏఎస్ అంటూ వ్యాఖ్య



**హైదరాబాద్ - విశాలభారతి :** ఓఆర్ఆర్ లీజుకు సంబంధించిన వ్యవహారంలో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ పంపిన లీగల్ నోటీసుపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. అరవింద్ కుమార్ నోటీసులను వెనక్కి తీసుకోకుంటే ఆయనపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. అడిగిన సమాచారం ఇవ్వకుండా ఫక్తు రాజకీయ నాయకుడిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 'ఒక ఐఏఎస్ అధికారి ఏ విధంగా వ్యవహరించాలి? బాధ్యతలను ఎలా నిర్వహించాలి ? అనే విషయంలో సర్వీస్ రూల్స్ ఉన్నాయి. కానీ అరవింద్ కుమార్ ఆ రూల్స్ పాటించకుండా అధికారి పార్టీ తరఫున వకాల్తా పుచ్చుకొని మాట్లాడుతున్నారని ఆరోపించారు. 'ఓఆర్ఆర్‌లో సగ భాగం నేను ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. అధిక ఆదాయం వచ్చే ఆస్కారం ఉన్నా ఆ దిశగా ఆలోచన చేయకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి కేవలం రూ.7,380 కోట్లకే ఐఆర్బీ సంస్థకు 30 ఏళ్లకు ఓఆర్ఆర్ టోల్ వసూలు టెండర్ కట్టబెట్టారు. దీనిపై ఓఆర్ఆర్ మిగతా 2లో

## పొంగులేటికి లైన్ క్లియర్

- సీట్ల విషయంలో వీడిన చిక్కుముడి
- జూపల్లికి కొల్లాపూర్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ఓకే..
- పొంగులేటి వర్గానికి కొత్తగూడెం జిల్లాలో నాలుగు సీట్లు
- సత్తుపల్లిపై ఇంకా వీడని చిక్కుముడి
- ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీ స్థానాలు అడిగిన పొంగులేటి
- ప్రస్తుతం పెండింగ్ లో పెట్టిన కాంగ్రెస్..



**విశాలభారతి, హైదరాబాద్:** బీఆర్ఎస్ బహిష్కృత నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరే విషయంలో తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. గత కొంత కాలంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు వీరిద్దరితో చర్చలు జరుపుతూ వచ్చారు. అయతే పొంగులేటి వర్గం తమకు 15 అసెంబ్లీ, రెండు ఎంపీ సీట్లు కావాలని డిమాండ్లు పెట్టింది. బీజేపీ ముందు అయితే.. జాతీయ స్థాయిలో పార్టీ పరంగా కీలక పదవులు కావాలని మిగతా 2లో

## నారాయణ కాలేజీ విద్యార్థిని మృతి

### కాలేజీ భవనంపై నుంచి దూకి దుర్మరణం



**హైదరాబాద్ - విశాలభారతి :** హైదరాబాద్ బాచుపల్లిలోని నారాయణ కాలేజీలో విషాద ఘటన చోటుచేసుకుంది. క్యాంపస్‌లో ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్న వంశిత అనే విద్యార్థిని మృతి చెందింది. బాలికల హాస్టల్ క్యాంపస్ భవనం మీది నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. వంశికది కామారెడ్డి జిల్లాగా చెబుతున్నారు. వంశిక వారం రోజులక్రితమో క్యాంపస్‌లో చేరినట్లుగా సమాచారం. అంతలోనే ఆత్మహత్య చేసుకోవడంతో తీవ్ర విషాదం నెలకొంది. అయితే ఈ ఘటనపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాలిక ఆత్మహత్య చేసుకున్నదా? లేక ప్రమాదవశాత్తు కింద పడిపోయిందా? అన్న విషయంపై క్లారిటీ లేదు. ఇవాళ ఉదయం హాస్టల్ భవనం అయిదో అంతస్తు నుంచి కిందపడి వంశిత చనిపోయింది. పోలీసులు స్థలానికి స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పొంగులేటికి లైన్ క్లియర్

మొదటి పేజీ తరువాయి

కూడా డిమాండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా పొంగులేటి వర్గంతో కాంగ్రెస్ నాయకులు పలు దఫాలుగా చర్చలు జరిపారు. చివరకు నాలుగు సీట్లు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరినట్లు తెలుస్తున్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సీట్లను పొంగులేటి వర్గానికే కేటాయిస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ నాలుగింటిలో కొత్తగూడెం తప్ప మిగిలినవి అన్నీ ఎస్టీ రిజర్వుడు స్థానాలే. ఇక ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి (ఎస్సీ) స్థానాన్ని పొంగులేటి వర్గం కావాలని పట్టుబట్టినట్లు తెలుస్తున్నది. కాగా, సర్వే నివేదికలను బట్టి సత్తుపల్లి సీటు కేటాయించాలా లేదా అనేది నిర్ణయిద్దామని పొంగులేటి వర్గానికి చెప్పినట్లు సమాచారం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం మూడు జనరల్ స్థానాలు ఉన్నాయి. ఈ మూడు కూడా తమకు కేటాయించమని గతంలో కోరారు. అయితే కొత్తగూడెం మాత్రమే కేటాయించి.. పాలేరు, ఖమ్మం విషయంలో మాత్రం తలొగ్గలేదు. జూపల్లి కృష్ణారావు గతంలో ప్రాతినిధ్యం వహించిన కొల్లాపూర్ నియోజకవర్గం టికెట్ కాంగ్రెస్ ఇచ్చే అవకాశం ఉన్నది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉన్నారు. దీంతో జూపల్లికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చే విషయంలో ఎలాంటి అభ్యంతరం ఉండదని భావిస్తున్నారు. పొంగులేటి వర్గం ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీ టికెట్లను కూడా తమకు కేటాయించమని కోరినా.. సార్వత్రిక ఎన్నికలకు మరింత సమయం ఉండటంతో.. ఆ చర్చను ప్రస్తుతానికి పక్కన పెట్టినట్లు తెలుస్తున్నది. మొత్తానికి 15 సీట్లను డిమాండ్ చేయగా.. చివరకు 4 సీట్లను కేటాయిస్తూ కాంగ్రెస్ పార్టీ ఒప్పందం చేసుకున్నది. సత్తుపల్లి విషయంలో మాత్రం నిర్ణయం పెండింగ్‌లో పెట్టింది. అది కూడా కేటాయిస్తే మొత్తం ఐదు సీట్లు పొంగులేటి వర్గానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేటాయించినట్లు అవుతుంది. అయితే ఖమ్మం జిల్లాలో ఇప్పటికే భట్టి, రేణుక వర్గాల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతున్నది. అందుకే పొంగులేటిని పూర్తిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పరిమితం చేయాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు సమాచారం. సత్తుపల్లి ఎస్సీ రిజర్వు సీటు కనుక పొంగులేటికి కేటాయిస్తే.. భట్టి వర్గం వ్యతిరేకించే అవకాశం ఉన్నది. అందుకే ప్రస్తుతానికి దాన్ని పెండింగ్ పెట్టినట్లు తెలుస్తున్నది. మరోవైపు పాలేరు జనరల్ స్థానంలో వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు వదిలేయాలని.. అక్కడ కాంగ్రెస్ ఆమెకు మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలుస్తున్నది. దీనిపై పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని.. తాము ఏమీ చేయలేమని చెప్పినట్లు సమాచారం. త్వరలోనే డీకే శివకుమార్‌తో పాలేరు విషయాన్ని మాట్లాడే అవకాశం ఉన్నట్లు సమాచారం. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించి తన నిర్ణయాన్ని చెబుతారని సన్నిహిత వర్గాలు చెప్పాయి. ఎవరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నాడో కూడా స్పష్టం చేస్తారని తెలుస్తున్నది.

# సర్కారును నిలదీస్తే సంకెళ్లా - ప్రియదర్శిని మేడి

- ఉగ్రవాదుల్లా అన్నదాతలను కోర్టుకు తీసుకొచ్చిన పోలీసులు
- రైతు రాజ్యమంటే.. బేడీలు వేయడమా. ?
- రైతుకు సంకెళ్లు వేయడాన్ని తీవ్రంగా ఖండించిన ప్రియదర్శిని మేడి



**నకిరేకల్, - విశాలభారతి:** న్యాయం కోసం పోరాటం చేస్తున్న రైతుల చేతులకు బేడీలు వెయ్యడం సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి ఇది న్యాయమా అని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి ప్రశ్నించారు. రాయగిరి త్రిబుల్ ఆర్ భూములకు సంబంధించిన పోరాటంలో రిమాండ్ కు వెళ్లిన రైతులను భువనగిరి కోర్టుకు చేతులకు బేడీలు వేసి తీసుకువచ్చిన ఘటనపై ఆమె స్పందించారు.భూ సేకరణ పేరుతో బలహీన వర్గాల ప్రజల భూములను బలవంతంగా లాక్కోవడం, వాటి పక్కనే ప్రభుత్వ భూములు ఉన్నా కూడా వాటిని పట్టించుకోక పోవడం సరికాదన్నారు. కేవలం ఎకరా, రెండు ఎకరాలు ఉన్న రైతులను తమ తరతరాల నుండి వస్తున్న భూములను లాక్కోవడంతో తీవ్ర బాధకు గురైన రైతులు శాంతి యుతంగా ధర్నా చేస్తున్న క్రమంలో వారిని అరెస్టు చేసి జైలుకు తరలించడం బాధాకరమైన సంఘటనగా పేర్కొన్నారు. ఆ రైతులకు భువనగిరి జైలుకు తరలించే క్రమంలో వారి చేతులకు బేడీలు వేసి తీసుకురావడం అత్యంత ఘోరమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న రైతు చేతికి సంకెళ్లు వేయించడం సీఎం కేసీఆర్ సర్కారుకు తగదని చెప్పారు. రైతు సంక్షేమం కోసం ఎంతో చేస్తున్న అని గొప్పలు చెప్పుకునే సీఎం కేసీఆర్ ఇలాంటి చర్యలకు పాల్పడడం ఘోరమని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుకు సంకెళ్లు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు,రైతులకు బేడీలు వేసిన సంబంధిత పోలీస్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# లీగల్ నోటీసులు వెనక్కి తీసుకో..

మొదటి పేజీ తరువాయి

టెండర్‌కు సంబంధించిన బేస్ ప్రైస్ ఎంతో వెల్లడించాలని ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసిన అరవింద్ కుమార్ నుంచి ఎటువంటి స్పందన లేదు. ఈ నేపథ్యంలో ఒక ప్రజాప్రతినిధిగా సంబంధిత వ్యవహారంపై స్పందించాల్సిన భాద్యత నాపై ఉంది. ఈ క్రమంలో కావాల్సిన సమాచారాన్ని.. ఆర్టీఐ ద్వారా తెలుసుకోవడానికి వెళ్తుంటే ఒక ప్రజాప్రతినిధిని అని కూడా చూడకుండా సచివాలయానికి వెళ్లకుండా అడ్డగించి అరెస్ట్ చేయించారు. అడిగిన సమాచారానికి సమాధానం ఇవ్వకుండా అరవింద్ కుమార్ రాజకీయ నాయకుడి మాదిరిగా ఎదురు దాడికి దిగుతున్నారు.' అని రేవంత్ ఫైరయ్యారు. లీగల్ నోటీసులో తనపై పేర్కొన్న ఆరోపణలన్నీ బూటకమని వివరించారు. అరవింద్ కుమార్ పంపిన లీగల్ నోటీసు ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమన్నారు. అధికార పార్టీ అక్రమాలపై ప్రశ్నిస్తున్నందుకుగాను అణిచివేసే క్రమంలో ఈ నోటీసు ఇచ్చినట్లు తోస్తుందన్నారు. తనకు నోటీసులిచ్చినా ప్రజల తరపున పోరాడుతూనే ఉంటానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# గ్రేహౌండ్స్ గురు కన్నుమూత

**రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భాటి మృతి**

**విశాల భారతి, - స్టేట్ బ్యూరో:** గ్రే హౌండ్స్ గురు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భాటి(94) మంగళవారం తుది శ్వాస విడిచారు. గ్రేహౌండ్స్ అనగానే అందరికీ ఐపీఎస్ అధికారి వ్యాస్ గుర్తుకొస్తారు. అయితే, పోలీస్ వర్గాలకు మాత్రం ఈ విభాగంలోని సిబ్బందికి ఎన్ఎస్ భాటి కఠోర శిక్షణ ఇచ్చి మెరికల్లా తయారుచేశారు. గ్రే హౌండ్స్ దళాలకు గెరిల్లా యుద్ధతంత్రాలు, దట్టమైన అడవుల్లో, నదీతీరాల్లో, కొండల్లో, కోనల్లో, ఎండాకాలం, వానాకాలం, శీతాకాలాల్లో, విపత్కర పరిస్థితుల్లో వాడే వ్యూహాల్లో భాటి శిక్షణ ఇచ్చారు. భాటి శిష్యుల్లో ప్రస్తుత డీజీపీ అంజనీ కుమార్‌తోపాటు ఎంతోమంది ఐపీఎస్ అధికారులు ఉన్నారు.

# దశాబ్ది వేడుకల ముసుగులో ఎన్నికల ప్రచారం..!

- 2023-24 బడ్జెట్‌లో పబ్లిసిటీ కోసం రూ.1,000 కోట్లు కేటాయింపు
- ఎన్నికల సంవత్సరంలో పబ్లిసిటీ బడ్జెట్‌ను 575 శాతం పెంపు
- రాజకీయ లబ్దే లక్ష్యంగా సాగుతున్న సంక్షేమ కార్యక్రమాలు
- అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం
- ప్రభుత్వ సొమ్మును యథేచ్ఛగా ఖర్చు పెడుతున్న గులాబీ బాస్



**హైదరాబాద్:** అధికార భారత రాష్ట్ర సమితి (BRS) తెలంగాణ పదవ ఆవిర్భావ వార్షికోత్సవం సందర్భంగా మూడు వారాల వేడుకలను రాబోయే అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడానికి ఉపయోగించుకుంటుంది. పార్టీ 'హ్యాట్రిక్' లక్ష్యంగా పావులు కదుపుతుంది. ఇందులో భాగంగా గత తొమ్మిదేళ్ల విజయాలను ప్రచారం చేస్తోంది. గిరిజన సమూహాలు, మహిళలు, దళితులు మరియు చేతివృత్తుల వారికి ఉద్దేశించిన కొత్త కార్యక్రమాలను ప్రకటించింది. ఈ ఏడాది చివర్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార భారత రాష్ట్ర సమితి (BRS) ప్రచారానికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉపయోగించుకుంటుంది. జూన్ 2 న ప్రారంభించిన ఈ క్యాంపెయిన్ 21 రోజుల వేడుకలను పూర్తిగా ప్రభుత్వం సొమ్ములతోనే జరుగుతున్నాయి. తెలంగాణ పదేళ్ల వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా మూడు వారాల పాటు సాగుతున్న కార్యక్రమాలు అధికార పార్టీకి గత తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను తెలిపేందుకు, దాని ప్రాతిపదికన తాజా అధికారాన్ని కోరడానికి ఉపయోగపడుతున్నాయి. కొత్తగా ఏర్పాటైన రాష్ట్ర సచివాలయం నేపథ్యంలో జరిగిన వేడుకల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కె. చంద్రశేఖర్‌రావు ప్రసంగం మొత్తం రాజకీయ లబ్ధికే అన్నది సుస్పష్టం. మహిళలు, గిరిజనులు, దళితులు, చేతివృత్తుల కోసం అనేక పథకాలను ప్రకటించడం ద్వారా కేసీఆర్ అనధికారికంగా ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికలకు ఇంకా 56 నెలల సమయం ఉన్నందున, బీఆర్ఎస్‌కు ఆవిర్భావ దినోత్సవం సువర్ణావకాశంగా వచ్చింది. జిల్లాలలో సమీకృత కలెక్టరేట్ల ప్రారంభం పేరుతో ప్రభుత్వ సొమ్ముతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను ప్రారంభించడం, ఆపై నిర్వహించే ప్రగతి నివేదన సభ పేరుతో ప్రభుత్వ సొమ్మును యథేచ్ఛగా ఖర్చు పెట్టడాన్ని తెలంగాణ సమాజం నిశితంగా గమనిస్తోంది. ఎవరికీ సందేహం లేకుండా గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు, రోజువారీ కార్యక్రమాలు గత తొమ్మిదేళ్లలో రాష్ట్రం సాధించిన వేగవంతమైన పురోగతిని చెప్పేందుకు బీఆర్ఎస్ నేతలు పోటీపడుతున్నారు. దేశవ్యాప్తంగా తెలంగాణ మోడల్‌ను ప్రొజెక్ట్ చేయడానికి BRS ప్రయత్నిస్తోంది. భారత దేశంలోని ఏ రాష్ట్రాల్లో లేని అభివృద్ధి చిన్న రాష్ట్రంలో జరుగుతుందని మసిపూసి మారేడు కాయ మాటలు చెబుతుంది. ముఖ్యంగా వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్, ఆర్థిక, పరిశ్రమ, సమాచార సాంకేతికత, గ్రామీణ, పట్టణాభివృద్ధి, విద్య వంటి రంగాలలో అద్భుతమైన పురోగతి సాధించామని, ఆయా రంగాలలో ఎలాంటి సమస్యలు లేవని అబద్ధాల ప్రచారానికి బీఆర్ఎస్ తెరలేపింది. మళ్లీ ప్రజలను మభ్యపెట్టేందుకు కొత్తగా వచ్చే నెల నుంచి గృహలక్ష్మిని అమలు చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఈ పథకం కింద నిరుపేద మహిళలు సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేస్తుందని చెబుతున్నారు. 4 లక్షల ఇళ్ల నిర్మాణానికి ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం రూ.12,000 కోట్లు వెచ్చించాల్సి ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఎన్నికలకు చాలా తక్కువ సమయంల ఉన్నందున ఈ పేరుతో భారీగా వెనకేసుకోవాలని బీఆర్ఎస్ ఆలోచనగా కనిపిస్తోందని భావిస్తున్నారు. బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారం తప్ప మరొకటి కాదని, ప్రభుత్వం 202324 బడ్జెట్‌లో పబ్లిసిటీ కోసం రూ.1,000 కోట్లు కేటాయించిందని గుర్తుంచుకోవాలని, మొత్తం కేటాయింపులు ఎన్నికల సమయంలోనే ఖర్చు అవుతాయని తెలంగాణలోని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్నికల సంవత్సరంలో ప్రకటనలు, పబ్లిసిటీ కోసం బడ్జెట్‌ను 575 శాతం పెంచడంపై ప్రతిపక్ష పార్టీలు BRS ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు అధికార వ్యతిరేకత తప్పదని, కాంగ్రెస్, బీజేపీల గ్రాఫ్ అమాంతం పెరగడం ఈసారి ఎన్నికల్లో కేసీఆర్‌కు ఆందోళన కలిగించే అంశమని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

# మే నెల కరెంట్ బిల్ డబుల్..

- అయోమయంలో సామాన్య ప్రజలు.
- గత నెలల క్రితం చార్జీలు పెరిగాయి అంటున్న విద్యుత్ అధికారులు



**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి:** మే నెల కరెంట్ బిల్ జూన్ మాసంలో ఐదు నుండి పదవ తారీకు లోపు వస్తుంది. ఆ కరెంట్ బిల్లులను చూస్తుంటే సామాన్య ప్రజలు సైతం జంకే విధంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కేటగిరీలు చెందిన మీటర్లకు గత ఏప్రిల్ నెలలో కరెంట్ బిల్లులు పెంచినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి వారికి తెలియదు. కానీ మే నెలలో వచ్చిన కరెంట్ బిల్లు చూస్తుంటే గతంలో కరెంటు బిల్లుల కంటే డబుల్ చార్జీలు విద్యుత్ అధికారులు బాధారు. గతంలో 100 యూనిట్లు కలిస్తే ఒక యూనిట్కు ఐదు రూపాయల చిల్లర చెల్లింపు ఉండేది. కానీ గత రెండు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ బిల్లులను అని కేటగిరీకు చెందిన మీటర్లకు వర్తింపజేసేలా కరెంటు చార్జీలు పెంపును చేసింది. ప్రాబ్లం మాదిరిగా 50 యూనిట్లు 100 యూనిట్లు 150 యూనిట్లు 200 యూనిట్లు 500 యూనిట్లు కాల్చిన ఓకే స్లాబుల మాదిరిగా విద్యుత్ అధికారులు ఈ నెలలో చార్జీలను బాధారు. దీంతో సామాన్య ప్రజలు ఒకేసారి వంద రూపాయలు వచ్చే బిల్లు 250 రూపాయల బిల్లు వచ్చేసరికి అయోమయోస్థితిలో పడ్డారు. గతంలో కంటే ఈనెల బిల్లు ఎక్కువ ఎందుకు వచ్చింది సార్ అని విద్యుత్ అధికారులను అడిగితే వారు ఏమి సమాధానం చెప్పకుండా దాటవేసే సమాధానా లు చెప్తున్నారు. ధరల పెరుగుద లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరినొకరు దుమ్మెత్తుకు పోసుకునే రోజులు గతంలో చూశాం. కానీ గృహప కారణలు, ఉపయోగించే విద్యుత్ మీటర్ ఒకటో నెంబర్ కేటగిరీకి చెందింది. దీనికి 100 యూనిట్ల లోపు మినిమం బిల్లు గతంలో 50 రూపాయి నుండి 75 రూపాయల కరెంట్ బిల్లును చెల్లించేవారు. కానీ ఇప్పుడు అలా కాకుండా క్యాటగిరి 1 కింద ఉన్న మీటర్లకు సైతం 250 రూపాయల మినిమం బిల్లు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచింది. ఈ విషయం సామాన్య ప్రజలకు తెలియదు. క్యాటగిరి వన్ కింద ఇచ్చే కరెంటు బిల్లులో ఎనర్జీ చార్జెస్,కాస్ట్ చార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీచార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ చార్జెస్, అడ్జస్ట్మెంట్ చార్జెస్, రౌండింగ్ చార్జెస్, ఇలా ఎవరికీ తెలియని చార్జీలు బాది సామాన్యుడికి అర్థం కాని రీతిలో కరెంట్ బిల్లును విద్యుత్ అధికారులు ఇస్తున్నారు. క్యాటగిరి త్రీ కింద ఇచ్చే మీటర్లలో స్లాబుల ప్రకారం వారు ఎంత కాలుస్తే అంత బిల్లు వస్తుంది. ప్రస్తుతం మే నెలలో వచ్చిన కరెంటు బిల్లులతో ఆ కరెంటు బిల్లును కట్టేందుకు దెంగుతు న్నారు. కరెంటు బిల్లును పెంచుతున్నామని ముందస్తు సమాచారం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి టిఆర్ఎస్ పార్టీని మళ్ళీ అధికారంలో తీసుకురావడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో ప్రస్తుతం ఎండాకాలం ప్రజలకు కావాల్సిన మంచి నీటి కొరకు నడుస్తున్న మోటర్ బిల్లులు కట్టలేక గ్రామపంచాయతీ సిబ్బంది తలామున కలవుతున్నారు. ఒకపక్క గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు, కరెంటు బిల్లులు, వన సేవకులకు జీతాలు, గ్రామంలో మౌలిక సదుపాయాలకు ప్రత్యేకమైన నిధులు, ఇలా చెప్పుకుం టూ పోతుంటే గ్రామాల్లో సైతం సర్పంచులు నిరాశకు గురవుతున్నారు. అభివృద్ధి కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బిల్లులు రాక సర్పంచులు తలలు పట్టుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒకపక్క దశాబ్ది వేడుకలు జరుపుతున్న తరుణంలో ఎమ్మెల్యేలు, మంత్రులు ఇప్పటికే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడ మాత్రం సాగు కు ఇచ్చే నాణ్యమైన 24 గంటల కరెంటు మాత్రమే ప్రస్తావనకు వచ్చింది కానీ గృహ ఉపకారణాలకు వాడుకునే విద్యుత్ గురించి మాత్రం ఏ ఒక్క అధికారి మాట్లాడకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది.

# ఆస్పత్రుల్లో అవినీతికి చోటు ఉండొద్దు

- ఫ్యామిలీ డాక్టర్‌తో కోటి మందికిపైగా సేవలు
- ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీచేయాలి
- వైద్య, ఆరోగ్యశాఖలపై సీఎం జగన్ సమీక్ష



**విశాలభారతి - ఆంధ్రప్రదేశ్:** వైద్య, ఆరోగ్య శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి విడదల రజిని, ఉన్నతాధికారులు, పలువురు ఆయా విభాగాల అధికారులు హాజరయ్యారు. సమీక్ష సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవినీతికి చోటు ఉండకూడదు. ఫిర్యాదు చేయడానికి టెలిఫోన్ నంబర్ ప్రతిచోటా ఉంచాలి. అలాగే సమర్థవంతమైన ఎస్ఓపీలను పెట్టాలి. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి. పీహెచ్‌సీలు, విలేజ్ క్లినిక్‌ల పనితీరు ఇందులో కీలకం. ప్రివెంటివ్ కేర్‌లో మనం ఆశించిన లక్ష్యాలను అప్పుడే సాధించగలం. వైద్య ఆరోగ్యశాఖలో రిక్రూట్‌మెంట్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలి. ఒక ఐఏఎస్ అధికారి నేతృత్వంలో ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీచేయాలి. ఎక్కడా కూడా సిబ్బంది కొరత అన్నది ఉండకూడదు. నాలుగు వారాలకు మించి.. ఎక్కడా ఏ ఖాళీ కూడా ఉండకూడదన్నారు.


# లక్ష్మయ్యకు నివాళులర్పించిన దైద రవీందర్



**నకిరేకల్, విశాలభారతి:** నకిరేకల్ తాటికల్ రోడ్ కి చెందిన పోతుల లక్ష్మయ్య మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దైద రవీందర్ వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దహణ సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్రెడ్డి , సామాజిక కార్యకర్త వంటెపాక అంబేద్కర్, పోతుల రాములు, పోతుల రాం చంద్రయ్య, పోతుల వెంకట్ నారాయణ, చెనగోని రాజశేఖర్ గౌడ్, అశ్విన్, వంటెపాక సతీష్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమౌళితో అమిత్ షా భేటీ..

- మరికొందరు సినీ ప్రముఖులతో కూడా..
- పొలిటికల్ హీట్ పెంచిన నిర్ణయం
- జక్కన్న పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా?





**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణ పర్యటనకు వస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షాను.. ప్రముఖ దర్శకుడు రాజమౌళి కలవనున్నారు. వీరిద్దరి భేటీ రాజకీయంగా ఆసక్తికరంగా మారుతోంది. రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ ను బీజేపీ రాజ్యసభకు నామినేట్ చేసింది. అదే సమయంలో ఆయన రజాకార్ ఫైల్స్ పేరుతో సినిమాలు తెరకెక్కిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. గతంలో ట్రిపుల్ ఆర్ సినిమా ఆస్కార్ గెలుచుకున్న సందర్భంగా.. అమిత్ షా హైదరాబాద్ పర్యటనకు వచ్చినప్పుడు ఓ స్టార్ హోటల్‌లో విందు ఇచ్చేలా షెడ్యూల్ ఖరారైంది. కానీ తీరిక లేని షెడ్యూల్ కారణంగా ఆ విందు భేటీ రద్దయింది. ఈ సారి రాజమౌళి ఒక్కరే అమిత్ షాతో భేటీ అయ్యే అయ్యే అవకాశం ఉంది.

**ప్రముఖుల్ని కలుస్తున్న అమిత్ షా**

అమిత్ షా ఏ రాష్ట్రానికి వెళ్లిన సంపర్క్ ఫర్ సమర్థన్ పేరుతో కొంత మంది ప్రముఖుల్నికలిసి బీజేపీకి మద్దతివ్వాలని కోరుతారు. అందులో భాగంగానే రాజమౌళితో సమావేశం కానున్నట్లుగా చెబుతున్నారు. ప్రధాని మోడీ 9ఏళ్లలో చేసిన అభివృద్ధిని మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఈ నెల 15న ఖమ్మంలో బీజేపీ అగ్రనేత అమిత్ షా బహిరంగసభ నిర్వహించనున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్‌ను తెలంగాణ బీజేపీ విడుదల చేసింది. ఈ నెల 15న భద్రాచలంలో రాములవారి దర్శనంతో అమిత్ షా తన తెలంగాణ పర్యటనను ప్రారంభిస్తారు.

**బిజీగా అమిత్ షా ఖమ్మం, హైదరాబాద్ టూర్**

ముందుకు ఈ నెల 15న ఉదయం 11 గంటలకు ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. ఉదయం 11.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు అల్పాహార సమావేశంలో భాగంగా బీజేపీ రాష్ట్ర ముఖ్యనేతలతో పలు అంశాలను చర్చిస్తారు. మధ్యాహ్నం 1.10 గంటలకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి భద్రాచలానికి బయల్దేరి వెళతారు. ద్రాచలం చేరుకున్న తర్వాత మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3.20 మధ్యలో రామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. తర్వాత ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో బీజేపీ బహిరంగసభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తారు.

**రాత్రి ఏడు తర్వాతా శంషాబాద్‌లో రాజమౌళితో భేటీ**

బహిరంగసభ ముగిసిన తర్వాత సాయంత్రం 6 గంటలకు తిరిగి శంషాబాద్‌కు వచ్చి రాత్రి 7 గంటలకు పలువురు నేతలతో వేర్వేరుగా సమావేశమవుతారు. ఈ సమయంలోనే

# మే నెల కరెంట్ బిల్ డబుల్..

- అయోమయంలో సామాన్య ప్రజలు.
- గత నెలల క్రితం చార్జీలు పెరిగాయి అంటున్న విద్యుత్ అధికారులు.



**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి.** మే నెల కరెంట్ బిల్ జూన్ మాసంలో ఐదు నుండి పదవ తారీకు లోపు వస్తుంది. ఆ కరెంట్ బిల్లులను చూస్తుంటే సామాన్య ప్రజలు సైతం జంకే విధంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కేటగిరీలు చెందిన మీటర్లకు గత ఏప్రిల్ నెలలో కరెంట్ బిల్లులు పెంచినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి వారికి తెలియదు. కానీ మే నెలలో వచ్చిన కరెంట్ బిల్లు చూస్తుంటే గతంలో కరెంటు బిల్లుల కంటే డబుల్ చార్జీలు విద్యుత్ అధికారులు బాధారు. గతంలో 100 యూనిట్లు కలిస్తే ఒక యూనిట్కు ఐదు రూపాయల చిల్లర చెల్లింపు ఉండేది. కానీ గత రెండు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ బిల్లులను అని కేటగిరీకు చెందిన మీటర్లకు వర్తింపజేసేలా కరెంటు చార్జీలు పెంపును చేసింది. ప్రాబ్లం మాదిరిగా 50 యూనిట్లు 100 యూనిట్లు 150 యూనిట్లు 200 యూనిట్లు 500 యూనిట్లు కాల్చిన ఒకే స్లాబుల మాదిరిగా విద్యుత్ అధికారులు ఈ నెలలో చార్జీలను బాధారు. దీంతో సామాన్య ప్రజలు ఒకేసారి వంద రూపాయలు వచ్చే బిల్లు 250 రూపాయల బిల్లు వచ్చేసరికి అయోమయోస్థితిలో పడ్డారు. గతంలో కంటే ఈనెల బిల్లు ఎక్కువ ఎందుకు వచ్చింది సార్ అని విద్యుత్ అధికారులను అడిగితే వారు ఏమి సమాధానం చెప్పకుండా దాటవేసే సమాధానా లు చెప్తున్నారు. ధరల పెరుగుదలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరినొకరు దుమ్మెత్తుకు పోసుకునే రోజులు గతంలో చూశాం. కానీ గృహప కారణలు, ఉపయోగించే విద్యుత్ మీటర్ ఒకటో నెంబర్ కేటగిరీకి చెందింది. దీనికి 100 యూనిట్ల లోపు మినిమం బిల్లు గతంలో 50 రూపాయి నుండి 75 రూపాయల కరెంట్ బిల్లును చెల్లించేవారు. కానీ ఇప్పుడు అలా కాకుండా క్యాటగిరి 1 కింద ఉన్న మీటర్లకు సైతం 250 రూపాయల మినిమం బిల్లు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచింది. ఈ విషయం సామాన్య ప్రజలకు తెలియదు. క్యాటగిరి వన్ కింద ఇచ్చే కరెంటు బిల్లులో ఎనర్జీ చార్జెస్,కాస్ట్ చార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీచార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ చార్జెస్, అడ్జస్ట్మెంట్ చార్జెస్, రౌండింగ్ చార్జెస్, ఇలా ఎవరికీ తెలియని చార్జీలు బాది సామాన్యుడికి అర్థం కాని రీతిలో కరెంట్ బిల్లును విద్యుత్ అధికారులు ఇస్తున్నారు. క్యాటగిరి త్రీ కింద ఇచ్చే మీటర్లలో స్లాబుల ప్రకారం వారు ఎంత కాలుస్తే అంత బిల్లు వస్తుంది. ప్రస్తుతం మే నెలలో వచ్చిన కరెంటు బిల్లుల తో ఆ కరెంటు బిల్లును కట్టేందుకు దెంగుతు న్నారు. కరెంటు బిల్లును పెంచుతున్నామని ముందస్తు సమాచారం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి టిఆర్ఎస్ పార్టీని మళ్ళీ అధికారంలో తీసుకురావడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా గ్రామాల్లో ప్రస్తుతం ఎండాకాలం ప్రజలకు కావాల్సిన మంచి నీటి కొరకు నడుస్తున్న మోటర్ బిల్లులు కట్టలేక గ్రామపంచాయతీ సిబ్బంది తలాముున కలవుతున్నారు. ఒకపక్క గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు, కరెంటు బిల్లులు, వన సేవకులకు జీతాలు, గ్రామంలో మౌలిక సదుపాయాలకు ప్రత్యేకమైన నిధులు, ఇలా చెప్పుకుం టూ పోతుంటే గ్రామాల్లో సైతం సర్పంచులు నిరాశకు గురవుతున్నారు. అభివృద్ధి కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బిల్లులు రాక సర్పంచులు తలలు పట్టుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒకపక్క దశాబ్ది వేడుకలు జరుపుతున్న తరుణంలో ఎమ్మెల్యేలు, మంత్రులు ఇప్పటికే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడ మాత్రం సాగు కు ఇచ్చే నాణ్యమైన 24 గంటల కరెంటు మాత్రమే ప్రస్తావనకు వచ్చింది కానీ గృహ ఉపకారణాలకు వాడుకునే విద్యుత్ గురించి మాత్రం ఏ ఒక్క అధికారి మాట్లాడకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది.

### రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జింగ్ పెంచింది మాకు తెలియదు.



రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జింగ్ పెంచింది మాకు తెలియని విషయం. దీంతోపాటు మే నెలలో బిల్లు జూన్ మాసంలో రెట్టింపుతో వచ్చింది. సామాన్య ప్రజలు కరెంట్ బిల్లును ఎలా చెల్లిస్తారు? ప్రభుత్వం స్పందించి కరెంటు చార్జింగ్ తగ్గించే విధంగా చూడాలి. కరెంటు చార్జీల పై సీఎం కేసీఆర్ ప్రత్యేక రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను కరెంటు బాధల నుండి తప్పించాలి.

**కొండ మోహన్ ఆర్ఎంపీ డాక్టర్**
**సికింద్రాపూర్ జగ్రన్ పల్లి మండలం.**







## మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్నచంద్రబాబు, కాసాని జ్ఞానేశ్వర్

**దేవరకద్ర-విశాల భారతి** దేవరకద్ర నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి అంత్యక్రియల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత నేత పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దుంఖంలో ఉన్న దయాకర్ రెడ్డి భార్య సీతా దయాకర్ రెడ్డి ,కుమారుడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. దయాకర్ రెడ్డి అంతిమ యాత్ర లో పాల్గొన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, దయాకర్ రెడ్డి పార్థివ దేహాన్ని (పాడెను) మోశారు. అంత్యక్రియల కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, బక్కని నర్సింహులు, తెలంగాణ పార్టీ కో ఆర్డినేటర్ కంభంపాటి రామ్మోహన్ రావు, తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్, టీటీడీపి మీడియా కో ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డి పద్మావతి, కార్యనిర్వాహక కార్యదర్శిలు ప్రకాష్ ముదిరాజ్, రవీంద్రా చారి, రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు బి.షకీలారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు పోగాకు జయరాం, రాష్ట్ర నాయకురాళ్లు సూర్యదేవర లత, మహబూబ్ నగర్ పార్లమెంటు అబ్జర్వర్ ఎం.శ్రీనివాస్, దేవరకద్ర కో ఆర్డినేటర్ శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాల పై అవగాహన సదస్సు

**వాజేడు - విశాలభారతి :** కాపేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలు వలన కలిగే నష్టాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది వాజేడు మండల కేంద్రంలో కోయవీరాపురం గ్రామంలో 85 మంది తో ఏర్పాటు చేసిన ఈ సదస్సు కు ముఖ్య అతిథులు కురుస మాధురి ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే నష్టాల గురించి వర్షాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలు వర్షాలు వచ్చే వరదలకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని గ్రామస్తులకు మహిళా సంఘాలకు చెప్పడం జరిగింది. ఈ సదస్సుకు సర్పంచ్ కోరం సమ్మక్క అలాగే గ్రామ పెద్దలు మహిళా సంఘాలు కాపెడు సంస్థ యానిమేటర్ పొడెం స్వరూప పాల్గొ




## అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**మోతె- విశాలభారతి :** అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కేంతవరకు అలుపెరుగని పోరాటాలకు సిద్ధం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం మోతె తహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ మోతె మండలంలోని రావి పహాడ్ ,అప్పన్నగూడెం, విబలాపురం, నాగయ్య గూడెం, మోతె గ్రామాలలో 150 ఇళ్లను ఏడు సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిర్మించిందని వాటిని అర్హులైన పేదలకు ఇవ్వాలని అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా అర్హత లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఐదు గ్రామాలలో అత్యధిక మంది బీసీ కులానికి చెందినవారు ఎలాంటి వ్యవసాయం, ఇల్లు, లేనివారు, వికలాంగులు అత్యధికంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని పోరాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టి పెల్లి సైదులు పై దాడి చేసిన మోతే ఎస్సై మహేష్ ను ఎందుకు సస్పెండ్ చెయ్యలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కలగజేసుకుని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకు బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ,అందరం కలిసి ఐక్యంగా ఉద్యమిస్తే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించడం ఖాయమన్నారు. పేదలు చేస్తున్న ఈ పోరాటానికి బీఎస్పీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రిలే నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సామ వెంకట్ రెడ్డి ,దోసపాటి చిరంజీవి ,రాంపురం తండా సర్పంచి నాగు నాయక్ తదితరులు పాల్గొని మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు, సిపిఎం మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్ రెడ్డి ,డివైఎఫ్ఐ మోతె మండల అధ్యక్షులు వెలుగు మధు చేగువేరా, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శి వీరమల్ల వెంకట్ ,సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య ,నాయకులు శీలం సతీష్ ,పొడపంగి నగేష్ ,పెరుమాండ్ల ఎల్లయ్య ,,చాపల మల్లిక ,తురుక విజయ ,కంచం లక్ష్మి, కల్లేపల్లి సుగుణమ్మ, అక్కనపెల్లి నాగలక్ష్మి, గోపి, రమణ ,మోత్కూరి రేణుక, నాగమణి జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై ప్రజాభిప్రాయ సేకరణ

**వాజేడు - విశాలభారతి :** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం భువనపల్లి ఇసుక ర్యాంపు నిర్వహణ కోసం పర్యావరణ పరిరక్షణ పై ప్రజాభిప్రాయ సేకరణ సభను మంగళవారం నిర్వహించారు. ఈ సభకు ములుగు జిల్లా జాయింట్ కలెక్టర్ వై వి గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ పై పలువురు వక్తలు మాట్లాడుతూ సూచనలు సలహాలు అందించారు. ప్రజల నుండి అభిప్రాయాలను స్వీకరించి వీడియోలో చిత్రీకరించారు. క్వారీ నిర్వహణ కోసం ప్రజలు అనుకూలంగా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ఇసుక క్వారీ నిర్వహణ కొనసాగించాలని అధికారులు సూచించారు



## మహిళ సంక్షేమంపై సీఎం కేసీఆర్ కు ప్రత్యేక శ్రద్ధ

**విశాలభారతి, గండిపేట్ :** మహిళ సంక్షేమం పై సీఎం కేసీఆర్ కు ప్రత్యేక శ్రద్ధ ఉందని, అందువల్లే అయన అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి రంజిత్ రెడ్డి అన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిఅర్ కే ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళ సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించి, అనంతరం చిన్నారులచే ప్రదర్శించబడిన నాట్య ప్రదర్శన ను తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీ

రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించబడతారో, అక్కడ దేవతలు పూజించబడతారాన్నారు.సీఎం కేసీఆర్ కు మహిళల పట్ల అమిత గౌరవం ఉందని, అందుకే మహిళ సంక్షేమం కోసం అయన తీవ్ర కృషి చేసి, అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. సమాజంలో మహిళలు లేక పోతే మనిషి జననం లేదు, మననం లేదు, గమనం లేదు, మనిషి జీవితానికే గమ్యం లేదన్నారు. ఒకనాడు మహిళ లకు రక్షణ ఉండేది కాదని, నేడు మహిళలు సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం షీ టీం లను తీసుకు వచ్చిందన్నారు. బిడ్డ కడుపు లో పడ్డ మొదలు నుంచి పండు ముసలి వరకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. కెసిఆర్ కిట్ మొదలు ఒంటరి మహిళలకు పెన్షన్ లు,ఆసరా పెన్షన్ లతో ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ కు మహిళ సంక్షేమం పట్ల చాలా కమిట్ మెంట్ ఉందన్నారు. మహిళలు ఇంట్లో అన్ని బాధ్యతలు చూడటంతో పాటు పిల్లలకు వ్యక్తిగత క్రమశిక్షణ నేర్పించాలన్నారు. చదువు పట్ల ఉన్న శ్రద్ధతో తన తల్లి తనను చదివించడంతో తాను ఈ స్థాయిలో ఉన్నానని తెలిపారు. తల్లితండ్రులకు తమ పిల్లలకు ఎక్కువ కంఫర్ట్స్ ఇవ్వకుండా, వారి సొంత కాళ్ళ పై నిలబడేలా తయారు చేయాలన్నారు. స్థానిక సంస్థలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అని, తన నియోజక వర్గాలలో ఎక్కువ మంది ప్రజా ప్రతినిధులు మహిళలే ఉన్నారని వివరించారు. రాష్ట్రంలోనే ఎక్కువ మంది ప్రజా ప్రతినిధులు మహిళలు ఉండటం విశేషమన్నారు. మహిళ బిల్లు కోసం తమ పార్టీ తరపున ఎం ఎల్ సి కవిత ఢిల్లీలో పోరాటం చేసిందనిగుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం లేకున్నా మహిళ సంక్షేమం కోసం తాము అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టామని వివరించారు. అనంతరం పలువురు లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, ఛైర్మెన్ లు సుష్మ మహేందర్ రెడ్డి, రేఖా యాదగిరి, కార్పొరేటర్లు పద్మావతి పాండు,సంతోషి రాజిరెడ్డి, పద్మావతి పాపయ్య, అనిత వెంకటేష్, శ్రీలత సురేష్ గౌడ్,మరియు వివిధ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,డ్వాక్రా మహిళల సంఘాలు,అంగన్వాడీ మహిళలు పెద్ద ఎత్తున గ్రామ మహిళలు, కాలనీ మహిళలు,పాల్గొన్నారు

## తాసిల్దార్ కార్యాలయాలను తనిఖీ

**వాజేడు - విశాలభారతి :** వాజేడు తహశీల్దార్ కార్యాలయాన్ని ములుగు జిల్లా జాయింట్ కలెక్టర్ వైవి గణేష్ ఆకస్మిక తనిఖీ చేశారు, ప్రభుత్వం మంజూరు చేస్తున్న లక్ష రూపాయల లోన్ నిమిత్తం దరఖాస్తూదారులకు, కుల మరియు ఆదాయం ధ్రువీకరణ పత్రాలను త్వరితగిన అందజేయాలనీ, ఆదేశాలు జారీ చేశారు ప్రజావాణి కళ్యాణ లక్ష్మి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించినారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన అన్నారు.



## ఘనంగా మహిళా సంక్షేమ దినోత్సవం

**మేడిపల్లి - విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు శ్రీ పలని కన్వెన్షన్ పీర్జాదిగూడ లో "మహిళా సంక్షేమ దినోత్సవం" కార్యక్రమన్ని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి విచ్చేశారు..ఈ సమావేశంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దేవతలు ఉంటారని దాని భావం. తల్లిగా.. చెల్లిగా.. భార్యగా మన బాగోగులు చూడటంతో పాటు నేటి ఆధునిక మహిళలు పురుషులతో సమానంగా ఉద్యోగాలు చేస్తూ కుటుంబ భారాన్ని సగబాగం పంచుకొని ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగమని సగర్వంగా చాటి చెప్తున్నారు. అందుకే తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మన మహిళలను గౌరవించుకోవాలని తెలిపారు .ఈ మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమనికి 25వ డివిజన్ నుండి 80 మంది మహిళ సోదరీమణులువిచ్చేసి కార్యక్రమన్ని విజయవంతం చేసిన అందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.




## విజయ పార్లర్ ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం

**తార్నాక, మవిశాల భారతి:** ప్రజలకు మరింత విజయ ప్రొడక్ట్స్ దగ్గర కావాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా 3000 పార్లర్ లను త్వరలోనే విస్తరింస్తూతున్నట్లు విజయ డైయిరీ చైర్మన్ సోమ భరత్ కుమార్ చెప్పారు. పాడి రైతులను ప్రోత్సహించేందుకు ముద్ర లోన్స్ అందించి పాల ఉత్పత్తులను పెంచుతున్నామని తెలిపారు.ఈ మేరకు మంగళవారం లాలాపేట్ విజయ డైరీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, మహిళ సంక్షేమ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా డైయిరీ చైర్మన్ సోమ భరత్ కుమార్ హాజరై వేడుకలను ప్రారంభించి మాట్లాడారు.విజయ డైరీలో 40% మంది మహిళ ఉద్యోగాలుగా పని చేయడం సంతోషంగా ఉందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి ప్రతి ఒక్క వర్గాన్ని ఆదుకున్నారని తెలిపారు. అంతేకాకుండా వృద్ధులకు మహిళలకు వికలాంగులకు సంక్షేమ పథకాలు అందించి వారికి అండగా నిలిచారని కొనియాడారు. విస్తరించిన మహానగరంలో మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా షీ టీమ్స్ ఏర్పాటు చేసి వారికి రక్షణగా భరోసాగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు పది లక్షల బీమా పథకాన్ని ప్రవేశ పెట్టారని, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలతో ప్రతి ఒక్క మనిషి గుండెలో కేసీఆర్ ఉన్నాడని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో విజయ డైయిరీని దినదిన అభివృద్ధి చేయడం జరుగుతుందని, దీనిలో భాగంగా ప్రజలకు మరింత విజయ ప్రొడక్ట్స్ దగ్గర కావాలని ఉద్దేశంతో మెగా డైయిరీ కూడా త్వరలోనే ప్రారంభించబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైయిరీ ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇస్తలేరు

**ముషీరాబాద్,విశాల భారతి:** చేతివృత్తుల వారికి చేయూత కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించడం సంతోషమే కానీ అందరికీ ఇవ్వాలని బీసీ కులాల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సైనిక్పురి లోని కేంద్ర కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గణేష్ చారి హాజరై మాట్లాడుతూ దళిత బందు మాదిరిగా బీసీ బందు పథకం ప్రకటించాలని డిమాండ్ చేశారు. చేతి కుల వృత్తుల అభివృద్ధి కోసం లక్ష రూపాయల సహాయం ప్రకటించి అనేక కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. దళిత బందు పది లక్షలకు లేని ఆంక్షలు ఈ కులవృత్తులకు ఎందుకని ప్రశ్నించారు. కులం, ఆదాయం, ఇన్కమ్, పాన్ కార్డ్ సర్టిఫికెట్లు కోసం ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరిగిన సర్టిఫికెట్లు రావడం లేదన్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో పనిచేసే అధికారులు సిబ్బంది రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో మునిగితేలుతు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. దశాబ్ది ఉత్సవాల పేరిట అధికారులు బయట ఉంటే తక్కువ సమయంలో సర్టిఫికెట్స్ తీసుకొని ఎలా అప్లై చేస్తామని ప్రశ్నించారు. లక్ష రూపాయల స్కీంకు 20 తారీకు వరకు చివరి తేదీ ప్రకటించారని కానీ అధికారులు సర్టిఫికెట్లు విడుదల చేయడంలో జాప్యం జరుగుతున్నందున ఇంకో నెల వరకు పొడగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని 24 గంటలు లేదా 48 గంటల్లో కులవృత్తులకు అందరికీ సర్టిఫికెట్లు ఇవ్వాలని కలెక్టర్లకు ఎమ్మార్వోలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి మనోజ్ కుమార్, నరసింహ చారి, బంగారు మల్లేశం, రామచంద్రయ్య, చంద్రయ్య, సత్యనారాయణ, విష్ణు చారి, రామ చారి, వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేయాలె. సంక్షేమ నిధి పేరుకే నా..

**ముషీరాబాద్,విశాల భారతి:** గల్ఫ్ బాధితుల సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని గల్ఫ్ తెలంగాణ ప్రవాస భారతీయుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్ర శంకర్ డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం గల్ఫ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమ సమయంలో దుబాయ్, బొగ్గు బావి, బొంబాయి వలస బాధితుల గురించి మాట్లాడిన వారు ఇప్పుడు సమస్యలను పరిష్కరించకుండా విస్మరించారని మండిపడ్డారు. గల్ఫ్ జేఏసీ ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గల్ఫ్ బాధితుల సామాజిక భద్రత ప్రభుత్వాల పాత్ర పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రుద్ర శంకర్ మాట్లాడుతూ గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి అక్కడ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబానికి దూరమైపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతంలోని వలసలకు సంబంధించిన సమగ్రమైన అధ్యాయనం ఏది ఇప్పటివరకు చేయలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల పిల్లల సంక్షేమం విద్య కోసం గల్ఫ్ గురుకులాల పాఠశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్కిల్ డెవలప్మెంట్ నైపుణ్యత కూడిన ఉన్నత చదువుల కోసం గల్ఫ్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి ప్రత్యేక బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రవాస ఎన్ఆర్ఐ పాలసీ చట్టాన్ని ఏర్పాటు చేసి, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి 500 కోట్ల వార్షిక బడ్జెట్ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జిల్లా మండల గ్రామస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించి అక్కడి చట్టాలపై సరైన అవగాహన కల్పించాలని కోరారు. అలానే సచివాలయంలో ఉన్న ఎన్నారై సెల్ అందరికి అందుబాటులో ఉండేలా బయట ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లా కార్యాలయంలో ఎన్నారై విభాగాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.





# మిషన్ భగీరథ లీకేజీలు

- లీకేజీ గురించి ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- లీకేజీ సమస్యని రెండు రోజుల్లో పరిష్కరిస్తాం - మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ
- లీకేజీ గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసాం - ఎంపిటిసి స్వరూప నరసింహ

> మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ గురించి విషయం మా దృష్టికి వచ్చిందని పైపులైను లీకేజీకి 2 రోజుల్లో మరమ్మత్తులు పూర్తి చేయిస్తాను.
>
> **రమేష్ ఏఈ**
> **మిషన్ భగీరథ గ్రిడ్ ..**

> గత రెండు నెలల నుండి లీకేజీ జరుగుతుందని పక్కనే మురుగు కాలువ ఉండడంతో మురుగునీరు పైపులైను లోకి వెళ్లి కలుస్తమవుతుందని ఈ విషయం గురించి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలి..
>
> **దేశబోయిన స్వరూప నరసింహ**
> **వెలిమినేడు ఎంపిటిసి -1..**

**చిట్యాల - విశాలభారతి :** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం లీకేజీ పాలవుతుంది. కొన్నిచోట్ల పనులు ఇంకా పూర్తి కాలేదు కానీ అప్పుడే లీకేజీలు ప్రారంభ మయ్యాయి. పనుల్లో జరిగిన లోపంతో పైపులు లీకేజీ అయి నీరు వృధాగా పోవడం కొన్నిచోట్ల నీటి సరఫరా ఆగినప్పుడు చెత్తాచెదారం మురుగునీరు పైపులోకి పోవడం వల్ల నీరు కలుషితమవడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉంది. కోట్లు ఖర్చుపెట్టి ప్రజలకు త్రాగునీరు అందించాలని లక్ష్యంతో మిషన్ భగీరథ పథకం ప్రారంభించింది కానీ అధికారులు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంతో లీకేజీలను గాలికొదిలేసారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మిషన్ భగీరథ పైపులైను పగిలి దాదాపు 2 నెలలు అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. పైపులైను మురుగు కాలువకు పక్క నుండే వెళ్లడంతో లీకేజీ ఆగినప్పుడు చెత్తాచెదారం మురుగునీరు పైపులోకి వెళ్తుందని దానివల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతారని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి లీకేజీకి మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు.

# గ్రామీణ జనానికి ప్రాణ దీపికలు అంగన్వాడీలు

**- రూరల్ ఎమ్మెల్యే టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్.**




**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** గ్రామీణ జనానికి ప్రాణదీపికలు అంగన్వాడిలని రూరల్ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. డిచ్పల్లి మండల కేంద్రంలోని మంగళవారం ప్రైవేట్ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన మహిళల సాధికారికత, ఉత్తమ సేవలను అందించిన మహిళలను సన్మానించారు. అంతకుముందు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఆశ వర్కర్లకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... గతంలో ఆడబిడ్డ పుట్టిందంటే అమ్మో ఆడబిడ్డ అని ఆందోళన చెందేవారని పేర్కొన్నారు.కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఆడబిడ్డల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ సర్కార్ అని తెలిపారు.త్వరలో 'గృహలక్ష్మి' పేరిట ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3 లక్షల ఆర్థిక సాయం మహిళల రక్షణకు షీ టీమ్స్, భరోసా కేంద్రాల ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదుగాలన్న ఉద్దేశంతో విలేజ్ ఎంటర్ప్రైజెస్ కార్యక్రమంతో వ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, గ్రామసంఘం నిధుల ద్వారా రుణాలను ఇస్తూ జీవనోపాధిని కల్పిస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని వివరించారు. తొమ్మిదేండ్లలో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.320 కోట్ల ఆర్థికసాయం అందజేసింది. 29,162 మందికి కల్యాణలక్ష్మి పథకం కింద రూ.276కోట్లు, షాదీముబారక్ కింద 5,655 మంది లబ్ధిదారులకు రూ.52.16 కోట్ల ఆర్థికసాయం అందించింది. దీంతో లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారు అని అన్నారు.

ఒంటరి మహిళలకు ఆసరా పింఛను సౌకర్యం కల్పించి సీఎం కేసీఆర్ మాకు బతుకు మీద భరోసా కల్పించారు.గత ప్రభుత్వాల్లో పెన్షన్ పేరుతో కేవలం 200 రూపాయలు అందించే వారు. అవి పప్పు, ఉప్పు కూడా సరిపోయేవి కావు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పెన్షన్‌ను వెయ్యి రూపాయలను చేశారు. అనంతరం వృద్ధులు, వితంతువుల కష్టాలను అర్థం చేసుకున్న కేసీఆర్ 2018లో పెన్షన్ రూ.100 నుంచి రూ.2016 అందించడం చాలా గొప్ప విషయం కానీ తెలిపారు. బిజెపి పాలించే రాష్ట్రాల్లో ఇవేమీ అమలు అవుతా లేవు, కానీ ఇక్కడ ఉన్న బిజెపి నాయకులు, మతం గడ్డం పెట్టుకుని రాముని అడ్డం పెట్టుకొని, రాజకీయం చేయడం తప్ప ప్రజలకు చేసింది శూన్యం అని అని ఎద్దేవా చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాల ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా టీచర్లకు రూ.4500, ఆయాలకు రూ.2 వేల వేతనం అందించేవారు. మూడు, నాలుగు నెలలకోసారి నెల జీతం అందించే రోజులుండేవి. కానీ, నేడు ప్రతి నెలా వేతనాలు అందుకుంటూ హాయిగా గడుపుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ ఏర్పాటైన ఏడేండ్లలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు మూడుసార్లు జీతాలు పెంచి చిత్తశుద్ధిని చాటుకున్నది. మొదటిసారి అంగన్‌వాడీ టీచర్లకు రూ.4,500 నుంచి రూ.7,500, ఆయాలకు రూ.2 వేల నుంచి రూ.4,500లకు పెంచింది. రెండోసారి టీచర్లకు రూ.7,500 నుంచి రూ.10,500, ఆయాలకు రూ.4,500 నుంచి రూ.6 వేలకు పెంచింది. తాజాగా పీఆర్సీ వర్తింపజేయడంతో టీచర్లకు రూ.13,650, ఆయాలకు రూ.7,800 వేతనాలు అందుతున్నాయి అని తెలిపారు.

కరోనా కష్టకాలంలో గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాల సేవల కోసం వారి ప్రాణాలు పణంగా పెట్టి ఇంటింటి తిరుగుతూ ఆరోగ్య సేవలు అందించారు, మీ సేవలు ఎప్పటికీ మరువలేనివి మహిళా సోదరీ సోదరీమణులకు మాతృమూర్తు లకు మహిళ సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ , ఉమ్మడి జిల్లాల ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, ఆర్డీవో రవి, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్థానిక ఎంపీపీలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపీపీలు, వివిధ మండల గ్రామాలకు చెందిన ఆశ వర్కర్లు, ఏఎన్ఎం వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి టీఎస్ఆర్టీసీ భరోసా



**హైదరాబాద్, విశాల భారతి :** రోడ్డు ప్రమాదంతో విషాదం అలుముకున్న కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) అండగా నిలిచింది. విధి వంచించి అకాల మృత్యువు వెంటాడిన కండక్టర్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని అందించి భరోసా కల్పించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో జగిత్యాల డిపోకు చెందిన కండక్టర్ బొల్లం సత్తయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జగిత్యాల నుంచి వరంగల్ వెళ్తున్న టీఎస్ఆర్టీసీ బస్సును రాంగ్ రూట్‌లో వచ్చిన లారీ ఢీ కొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మల్యాలబలవంతాపూర్ స్టేజీ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఇంటికి పెద్ద దిక్కు మృతి చెందడంతో బాధిత కండక్టర్ కుటుంబంలో విషాదం అలుముకుంది. ఈ ఆపద సమయంలో యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్, రూపే కార్డు బాధిత కుటుంబానికి అక్కరకొచ్చింది. సిబ్బంది, ఉద్యోగుల సాలరీ అకౌంట్‌స్‌ను ఇటీవల యూబీఐకి టీఎస్ఆర్టీసీ యాజమాన్యం మార్చింది. ఆర్థిక ప్రయోజనంతో కూడిన సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్, రూపే కార్డు తీసుకోవాలని ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. సంస్థలోని ఉద్యోగులందరూ వారు నివసిస్తున్న ప్రాంతాల్లోని యూబీఐ బ్రాంచీల్లో సంస్థ సూచించిన ఖాతాను తెరిచి రూపే కార్డులను తీసుకున్నారు. ఈ ఖాతా, కార్డు ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉండటంతో ఉద్యోగులకు ఎంతో ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది. ప్రమాదాలు జరిగిన సమయంలో సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్ కింద (ఉద్యోగి వేతనం ప్రకారం) కనీసం రూ.40లక్షలు, రూపే కార్డు కింద మరో రూ.10లక్షలను యూబీఐ అందజేస్తోంది. ఈ మేరకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగిత్యాల డిపో కండక్టర్ బొల్లం సత్తయ్య కుటుంబానికి రూ.50 లక్షల విలువైన 2 చెక్కులను యూబీఐ అధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మంగళవారం బస్‌భవన్‌లో అందజేశారు. రూ.50 లక్షల ఆర్థిక సాయం అందించడంపై కండక్టర్ సత్తయ్య భార్య బొల్లం పుష్పతో పాటు కొడుకు ప్రవీణ్ కుమార్, కూతురు మాధవీలత సంతోషాన్ని వ్యక్తం చేశారు. చెక్కులను అందజేసిన అనంతరం సజ్జనర్ మాట్లాడుతూ.. తన తప్పు ఏమీ లేకపోయినా రోడ్డు ప్రమాదంలో సత్తయ్య అకాల మరణం చెందటం దురదృష్టకరమన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు గుర్తు చేశారు. పోషణలో పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబ సభ్యులకు సంస్థ అండగా నిలుస్తుందని, ఆత్మ స్థైర్యం, ధైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే ఆర్థిక ప్రయోజనాలతో కూడిన సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్‌గా ఉద్యోగుల ఖాతాలను యాజమాన్యం మార్చడం జరిగిందని చెప్పారు. సంస్థలోని ప్రతి ఉద్యోగి సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్‌కు ఖాతాను మార్చుకోవాలని సూచించారు. కొన్ని పథకాలు ఆపద సమయంలో అక్కరకు వస్తాయని, ఇందుకు ఇదే ఉదాహరణ అని, వాటిని వినియోగించుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించకూడదని సూచించారు. ఈ అవకాశాన్ని కల్పించిన యూబీఐకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ వి.రవిందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఈడీలు ఎస్.కృష్ణకాంత్, వినోద్ కుమార్, యూబీఐ జనరల్ మేనేజర్ పి.క్రిష్ణన్, రీజినల్ హెడ్ డి.అపర్ణ రెడ్డి, డిప్యూటీ రీజినల్ హెడ్ జి.వి.మురళీ కృష్ణ, తదితర అధికారులు పాల్గొన్నారు.




# దేశంలో మోడీ పనితీరు బేష్..

- కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జవదేకర్.

**నిజామాబాద్ బ్యూరో -విశాల భారతి.** తొమ్మిదేళ్లుగా దేశాభివృద్ధే ధ్యేయంగా ప్రధాని మోదీ పని చేస్తున్నారని, ఆయన నాయకత్వంలో దేశం ప్రపంచ వ్యాప్తంగా మరింత బలోపేతమైం దని మాజీ కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ అన్నారు. వచ్చే లోకసభ ఎన్నికల్లో బిజెపి కి స్వతగా 303 ఎంపీ సీట్లు వస్తాయని ఆశ భావం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రకాష్ జవేదకర్ మాట్లాడుతే.. ప్రజలకు ప్రధాని మోదీపై అమితమైన విశ్వాసం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్ర ప్రభుత్వంపై వివక్ష చూపడం లేదని, అన్ని ప్రభుత్వాలను ఒకే దృష్టితో చూస్తూ.. సమానంగా నిధులు పంపిణీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశాడని ఆరోపించాడు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు వెనువెంటనే అనుమతులు మంజూరు చేశామని, జాతీయ హోదా అనేది ఆ ప్రాజెక్ట్ డీపీఆర్ పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. రామగుండం ఫ్యాక్టరీకి అధిక నిధులిచ్చి పూర్తి చేశామని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి స్వతహాగా 303 సీట్ల వరకు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మోదీ మంత్రి వర్గంలో అవినీతిపరులు లేరని, ప్రపంచ దేశాల్లో దేశ ప్రతిష్ట పెంచిన ఘనత మోదీదేనని అన్నారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్, సబ్ కా విష్వస్, సబ్ కా ప్రయస్ నినాదంతో ఆయన ముందుకెళ్తున్నారని తెలిపారు.పంటలకు గతంలో ఎన్నడూ లేని మద్దతు ధరలు పెంచామన్నారు. రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని స్వామినాథన్ కమిషన్ రిపోర్టును వారు తుంగలో తొక్కారని ఆరోపించారు. 50 ఏళ్లలో ఎన్నడూ లేనంత మద్దతు ధరలు ఇస్తూ.. రైతుల సంక్షేమం కోసం యూరియాపై 5 రెట్లు సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. కిసాన్ సమ్మాన్ నిధి కింద 26వేల మంది రైతులకు ఇస్తునామని, పాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నామని ఆయన వెల్లడించారు.గ్రామ సడక్ యోజక కింద రోడ్ల నిర్మాణం చేసి, గ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్‌ను పెంచామని తెలిపారు. తెలంగాణ ధాన్యాన్ని అధిక మొత్తంలో కొనుగోలు చేస్తున్నామని, రాష్ట్రంలో 2 కోట్ల మందికి ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారయణ, కార్యదర్శి పల్లె గంగారెడ్డి, ధన్ పాల్ సూర్యా నారాయణ, కులాచారీ దినేష్, స్రవంతి రెడ్డి,



# వట్టిమర్తి స్టేజి వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

**చిట్యాల - విశాలభారతి :** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ స్టేజి వద్ద జాతీయ రహదారిపై హెచ్చరిక బోర్డులు స్టాపర్లు మరియు ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా యువజన సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఎస్ఐ ఇరుగు రవికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ వట్టిమర్తి జాతీయ రహదారిపై స్టేజి ఉన్నట్టుగా ఎలాంటి హెచ్చరిక బోర్డులు స్టాపర్లు లేక పోవడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వెంటనే భారీ గేట్లు మరియు ట్రాఫిక్ సిబ్బంది ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు దూదిగామ ప్రభాకర్ ,బోయిని మహేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**కాప్రా - విశాలభారతి :** జమ్మిగడ్డ భగత్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 4 లో నిన్న రాత్రి బండ్లగూడలో బొట్టు వైష్ణవి అమ్మాయి 18 సంవత్సరాలు సూసైడ్ చేసుకున్నది. విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ 10,000/ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు షేర్ మణమ్మ కాలనీ అధ్యక్షులు కే శ్రీనివాస్ తోట, నరసింహా బెల్లం రమేష్,శివ, కాలనీ వారు పాల్గొన్నారు.

## కొత్త కోట దయాకర్ రెడ్డి మృతిపై టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సంతాపం



**హైదరాబాద్-విశాల భారతి** తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి గారి మృతి బాధాకరం. పార్టీ శ్రేణులకు నిత్య పోరాట స్ఫూర్తినిచ్చే నిబద్ధత కలిగిన ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసే నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా దయాకర్ రెడ్డి అకాల మరణం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకే కాకుండా తెలుగుదేశం పార్టీకి, తెలుగు ప్రజలందరికీ పూడ్చుకోలేని నష్టం. అమరచింత, మక్తల్ నియోజకవర్గాల అభివృద్ధి, అక్కడి ప్రజల సంక్షేమం కోసం చివరి శ్వాస వరకు తపించి కృషి చేసిన ప్రజా నాయకులు దయాకర్ రెడ్డి.భార్యభర్తలు సీతా దయాకర్ రెడ్డి తమను నమ్ముకున్న ప్రజల మేలు కోసం కృషి చేస్తున్నారు. దయాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థిస్తున్నాను. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న సీతా దయాకర్ రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు నా తరపున, తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

# టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుంది



**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి** నిజాంబాద్ జిల్లా సిరికొండ మండలం న్యావనంది, గ్రామంలో 45.00 లక్షలు రూపాయల నిధులతో నిర్మించిన శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంను రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే టిఎస్ఆర్టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. సీతారామ స్వామి వారి ఆశీర్వాదాలు న్యావనంది గ్రామంపై మరియు గ్రామ ప్రజలకు స్వామివారి ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటూ, చాలా ఏండ్ల కళా నెరవేరిన రోజు, న్యావనంది చాలా పెద్ద గ్రామం, ఇంతకు ముందు చాలా గ్రామాలు ఉండే, చుట్టుపక్కల గ్రామానికి చెందిన గ్రామానికి రావాలంటే చాలా ఇబ్బందిగా ఉండేది కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దయ వల్ల చుట్టుపక్కల గ్రామాలను గ్రామపంచా యతీలుగా ఏర్పాటు చేయడం వల్ల ఎవరి గ్రామ పంచాయతీలు వారు పరిపాలించుకోవడం జరుగుతుందనిఅన్నారు. దీనివల్ల పరిపాలన అందరికీ సులభంగా ఉందని,ప్రజలు సంతోషంగా ఉన్నారు అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంత దేవాదాయశాఖ మంత్ర ఇంద్రకరణ్ రెడ్డి సహకారంతో ఇప్పటివరకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 162 కోట్ల రూపాయలతో 70 దేవాలయాలు నిర్మించుకోవడం జరిగింది అని ఆయన అన్నారు.న్యావనంది గ్రామం నుండి రామ్ సింగ్ తాండా వరకు 1.40 కోటి నలభై లక్షల రూపాయలతో రోడ్డును నిర్మించుకోవడం జరిగింది, నర్సింగ్ పల్లి నుండి రామ్చద్ తండా వరకు ₹ 2.50 రెండు కోట్ల 50లక్షల రూపాయలతో రోడ్డును నిర్మించుకోవడం జరిగింది, మరియు జగదంబ తండా కు 1.80 కోటి రూపాయలు నిధులతో అభివృద్ధి చేసుకోవడం జరిగింది, మహిపాల్ తాండా కు రెండు కోట్లు నిధులు ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు. సిరికొండ మండలంపెద్దవాల్ గొౌట్ గ్రామాలకు అనేక రహదారులు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ ప్రాంత వాస్తవాలను కాబట్టి ఎక్కడెక్కడ ఈ రోడ్డు వెయ్యాలో నాకు బాగా తెలుసు, ప్రజల సౌకర్యాల కొరకు ఇంకా రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి చేసుకుందామని ఆయన పేర్కొన్నారు.కానీ న్యావనంది గ్రామం నుండి పెద్దవాల్ గొౌట్ ,న్యావనంది గ్రామం, రావుట్ల గ్రామాలకు చెందిన, రోడ్లు పంచాయతీరాజ్ శాఖ, వారి ఆధ్వర్యంలో ఉండే, కానీ రెండు రోజుల క్రితమే ఆర్అండ్ బి కి ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది, త్వరలోనే వీటిని కూడా డబుల్ రోడ్లుగా మారుస్తానని ఆయన హామీ ఇచ్చారు.పని పాట లేనివారు అనేక ఆరోపణలు చేస్తుంటారు, ప్రజల సౌర్యార్థం రోడ్ల నిర్మించడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు. గతంలో న్యావనంది గ్రామంలో ఒక అమ్మాయి చనిపోయిన విషయం తెలిసిందే అప్పుడు స్వయంగా ఇంటికి వెళ్లి , ఆ అమ్మాయి ఇద్దరు పిల్లలకు, ఒక్కొక్కరికి ₹ 1,50,000 రూపాయలు, మొత్తం మూడు లక్షల రూపాయలు సొంత జేబు నుండి ఇచ్చారు అని ఆయన అన్నారు. కానీ కొంతమంది నాయకులు భగవంతుని అడ్డం పెట్టుకొని, శ్రీరాముని అడ్డం పెట్టుకొని, మత రాజకీయాలు చేస్తున్నారు, పొద్దున లేస్తే జైశ్రీరామ్, అంటారు తప్ప రాముడు భగవంతుడు కావడానికి ఎన్నో కష్టాలు పడ్డారు, వారి చిన్నమ్మ గారు చెప్పినట్టు వనవాసానికి వెళ్లి భగవంతుడు అయ్యాడు, కష్టపడితే ఫలితం ఉంటుంది.




## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితున్ని పరామర్శించిన బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ - విశాలభారతి :** రామంతాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ కి చెందిన కొత్తల బాలరాజ్ తండ్రి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న బిఎల్ఆర్ ట్రస్ట్ ఛైర్మెన్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు బండారి లక్ష్మారెడ్డి మంగళవారం బాలరాజ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బి ఎల్ ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ ట్రస్ట్ ట్రస్ట్ సభ్యులు చిన్నారావు, సూరం శంకర్, సర్వరాజు

## ఆర్ఓబి పనుల పై ఎంపీ ఆగ్రహం



**నిజామాబాద్ బ్యూరో - విశాలభారతి :** కేసీఆర్ పురుషుడని.. దేశ్ కీ నేతా కాదని, ఒకవేళ భవిష్యత్తులో ఎపుడైనా అయినా.. దేశ్ కీ నేతా కాదని, దేశ్ కా నేతా అనాలన్నారు. ఆ సంగతి కూడా ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులకు తెలియకపోతే ఎలా అంటూ అని ఎంపీ అరవింద్ ఎద్దేవా చేశారు. వంద శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అడిమామిడిపల్లి ఆర్వోబీ నిర్మాణానికి కేంద్రం రూ.14 కోట్లకు పైగా నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పుడో అందజేసినా.. పనులు నెమ్మదిగా కొనసాగడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ ఈఈ శంకర్ కు ఫోన్ చేసి పనులు మందకొడిగా కొనసాగుతున్నాయని, కాంట్రాక్టర్ల మీద పర్యవేక్షణ చేయకుండా ఏం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.నాలుగైదు నెలల క్రితం తాను చేసిన రివ్యూలోనే పనులు నెమ్మదిగా చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని సూచించాన న్నారు. ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ ఈఈ సమాధానంపై సంతృప్తి చెందని ఎంపీ ఈఈ కాంతయ్యకి ఫోన్ చేశారు. వాస్తవ పరిస్థితులు వివరించగా, రానున్న వారం రోజుల్లో పనులు ఊపందుకుం టాయని ఈఈ బదులిచ్చారు. వారం వారం చేసిన పని ప్రగతిని తనకు అందజేయాలని ఎంపీ అరవింద్ ఆదేశించారు.



## కల్తీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**విశాలభారతి -సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గ్రోమోర్ సెంటర్లో,ఫెర్టిలైజర్ షాప్ లలో మంగళవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు. డీలర్లు ఎమ్మార్పీ రేట్ కంటే ఎక్కువ అమ్మకూడదని, అమ్మినట్లయితే లైసెన్స్ సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రోజువారి స్టాకు రిజిస్టర్, బిల్ బుక్ మైంటైన్ చేస్తూ రైతుకు కొనుగోలు బిల్ కాపీ ఇవ్వాలన్నారు. అన్నదాతలు కల్తీ విత్తనాల బారిన పడవద్దు అన్నారు.

## బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామకం

**ఆర్మూర్ - విశాలభారతి :** తెలంగాణబిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పొద్దుటూరి వినయ్ రెడ్డిని నియమించారు ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులలో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అధికారమే లక్ష్యంగా మరియు పార్టీ ఎదుగుదలకు తన వంతు కృషి చేస్తానని అన్నారు తనపై నమ్మకంతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా నియోజకవర్గ మరియు మండల నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు

## అనుక్షణం మహిళల బాగోగుల గురించి

# ఆలోచన చేసే వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్

**మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**



**బాల్కొండ - విశాలభారతి:** ప్రభుత్వం మహిళల శ్రేయస్సును కాంక్షిస్తూ అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సూచించారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బాల్కొండ నియోజకవర్గంకు సంబంధించి వేల్పూర్ మండలం లక్కోరాలోని ఏ.ఎస్.జి ఫంక్షన్ హాల్ లో జరిగిన మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అనుక్షణం మహిళల బాగోగుల గురించి ఆలోచన చేసే వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు.మహిళల కోసమే ప్రత్యేకంగా బీడీ కార్మికులు,ఒంటరి మహిళలు ,వింతంతువులకు పెన్షన్లు అందిస్తున్నారని,వృద్ధాప్య పెన్షన్ల పంపిణీలోనూ మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.మానవీయ కోణంతో కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్,కేసీఆర్ కిట్ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన గర్భిణీలకు ఉచిత కాన్పు చేయడమే కాకుండా, ఆడబిడ్డ పుడితే రూ.13వేలు,మగబిడ్డ పుడితే రూ.12వేలు అందిస్తున్నారని అన్నారు.2014 నాటికి 18శాతనికి పరిమితమైన కాన్పులు,నేడు 61శాతానికి పెరిగాయని,సిజేరియన్లు గణనీయంగా తగ్గాయని మంత్రి ప్రశాంత్ రెడ్డి వివరించారు.మాతా శిశు మరణాల రేటు తగ్గుదలలోనూ తెలంగాణ యావత్ దేశానికి ఆదర్శంగా మారిందని అన్నారు.గర్భిణీల్లో రక్త హీనతను నివారించేందుకు తాజాగా న్యూట్రీషన్ కిట్ అందిస్తుందని తెలిపారు.దేశంలోని మరే ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి కార్యక్రమాలు అమలు జరగడం లేదన్నారు. మహిళలకు పోలీస్ శాఖలో 33శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని,సఖీ కేంద్రాలను నెలకొల్పి బాధితులకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు బాల్కొండ నియోజకవర్గంలో మహిళా సంఘాల సభ్యులు 28వేలు ఉండగా,ప్రస్తుతం వారి సంఖ్య 60వేలకు పెరిగిందని వివరించారు. వీరికి బ్యాంకు లింకేజీ కింద 2014కు ముందువరకు కేవలం రూ.366 కోట్ల రుణాలు ఇవ్వగా, స్వరాష్ట్రంలో తొమ్మిదేళ్ల కాలంలోనే నాలుగు రెట్లు ఎక్కువగా రూ.1213 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని తెలిపారు.స్త్రీనిధి పథకం కింద అప్పట్లో రూ.28 కోట్లు మాత్రమే ఇవ్వగా,తమ ప్రభుత్వం పది రెట్లు అదనంగా రూ. 259 కోట్లు అందించిందని అన్నారు. గతంలో ఏడు కోట్లతో 2780 మంది మహిళా సంఘాల సభ్యులు వ్యాపారాలు నిర్వహించగా, తెలంగాణ ఏర్పాటు అయిన అనంతరం తమ ప్రభుత్వం సమకూర్చిన రూ. 259 కోట్ల పెట్టుబడితో 21వేల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తూ ఆర్థిక సామాజిక అభివృద్ధిని సాధిస్తున్నారని మంత్రి హర్షం వెలిబుచ్చారు.స్వయం సహాయక సంఘాలకు గతంలో ఐదు లక్షల వరకే రుణపరిమితి ఉండేదని,దానిని తెలంగాణ ప్రభుత్వం 20 లక్షలకు పెంచిందని,వ్యక్తిగత రుణాలను కూడా 50 వేల నుండి 3 లక్షల వరకు పెంచడం జరిగిందని వివరించారు.43 లక్షల రూపాయల ప్రభుత్వ పెట్టుబడితో వేల్పూర్ మండలంలో నియోజకవర్గ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పసుపు ఉత్పత్తుల ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయిస్తానని ఈ సందర్భంగా మంత్రి ప్రకటించారు దీని నిర్వహణతో వచ్చే లాభాలను మహిళా సమాఖ్య అందజేస్తామని అన్నారు. వేల్పూర్ లో విజయవంతంగా కొనసాగితే నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయిస్తానని మంత్రి తెలిపారు.కాగా,మహిళా సంఘ సభ్యుల కోసం ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే రెండు కోట్ల 81 లక్షలు వెచ్చిస్తూ 51 మహిళా సంఘ భవనాలను నిర్మించామన్నారు.కరోనా సంక్షోభ సమయంలో ఆశ కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు,ఏ.ఎన్.ఎంలు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రజల పక్షాన వారికి కృతజ్ఞతలు ప్రకటించారు.తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎంతో ధైర్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవనందించి సమాజాన్ని బతికించుకున్నారని కొనియాడారు.ఇతర ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆశాలు,అంగన్వాడీలు, ఏఎన్ఎంలు,వివోఏలకు తెలంగాణ ప్రభుత్వం వేతనాలు అందిస్తోందన్నారు. 2014లో ఆశ వర్కర్లకు వారి పనితీరును బట్టి నెలకు 2000 రూపాయల వేతనం ఇచ్చేవారని, ప్రస్తుతం దానిని తమ ప్రభుత్వం 9750 రూపాయలకు పెంచిందన్నారు. ఆశలకు రాజస్థాన్లో 3000,గుజరాత్ లో 6700,కర్ణాటకలో 4000, హర్యానాలో 4000 మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా ఏఎన్ఎంలకు 2014 లో రూ.10200లకే పరిమితమైన వేతనాన్ని 27,599 పెంచిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు.ఏఎన్ఎంలకు మహారాష్ట్రలో 17,000,తమిళనాడులో 15000,యూపీ,గుజరాత్లో 22,000 చొప్పున చెల్లిస్తున్నారని తెలిపారు.అంగన్వాడి టీచర్లకు తెలంగాణలో 13650 రూపాయల వేతనం ఇస్తుండగా,యూపీలో 7000,రాజస్థాన్లో 7500, మహారాష్ట్రలో 8325 రూపాయలు చెల్లిస్తున్నారని తెలిపారు.వి ఓ ఎల కు కూడా ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణాలో మూడు రెట్లు ఎక్కువగా వేతనాలు అందిస్తున్నామని అన్నారు. వృద్ధులు,వికలాంగులు,వితంతువు లకు అందిస్తున్న ఆసరా పెన్షన్లు కూడా తెలంగాణలో మూడు రెట్లు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. ప్రజలు వాస్తవాలను గమనించాలని, సరైన నిర్ణయం తీసుకొని మరింత సంక్షేమ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హితవు పలికారు.అనంతరం

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ ,జనాభాలో సగభాగం ఉన్న మహిళలు,సమాజ,దేశాభివృద్ధిలోనూ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.మహిళా భద్రతా,వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని,ఆర్థిక ప్రగతి దిశగా మహిళలను ముందడుగు వేస్తున్నారని అన్నారు.జిల్లాలో సుమారు 30 వేల మహిళా స్వయం సహాయక సంఘాలలో మూడు లక్షల మంది సభ్యులు కొనసాగుతున్నారని తెలిపారు. వీరంతా 12 వేల కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకుని ఆర్థిక లావాదేవీలతో ప్రగతి దిశగా ముందుకు సాగుతున్నారని అన్నారు.షాదిముబారక్, కల్యాణ లక్ష్మి పథకాల ద్వారా జిల్లాలో 64 వేల మందికి 650 కోట్ల రూపాయలను అందించడం జరిగిందన్నారు.మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సఖి,భరోసా సెంటర్ లను నిర్వహిస్తోందని తెలిపారు.ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులను ఈ సందర్భంగా సత్కరించారు.మహిళలకు మంత్రి చీరలను పంపిణీ చేశారు.వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సందర్శించారు.మండల సమాఖ్య వారు మంత్రికి తాము తయారు చేసిన పిండి వంటలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలు మహారాణులు

**విశాలభారతి - తుర్కయంజాల్ :** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ ఉత్సవాలను మన్నెగూడ జేఎంఆర్ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డికి మహిళలు ఘనం స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అందిస్తున్న కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, ఆసరా పింఛను, కళ్యాణ లక్ష్మీ వంటి పథకాలు ప్రజల మన్ననలు పోదాయన్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ కొత్త రాష్ట్రమైనా తెలంగాణ సంక్షేమం, ఆర్థికాభివృద్ధిలో ముందుండి రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. గత 9సంవత్సరాల ప్రయాణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక నాయకత్వంలో రాష్ట్రంలో అనేక పథకాలు మహిళా సంక్షేమం కోసం అమలు చేశరన్నారు. సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే మార్గదర్శకంగా నిలిచిందని ఆన్నారు. రూ.అనంతరం 22,29,00,000/ విలువచేసే బ్యాంకు లింకేజీ చెక్కును స్వయం సహాయక సంఘాలకు, కేసీఆర్ కిట్లు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు మొదలైనవి లబ్ధిదారులకు ఎమ్మెల్యే కిషన్ రెడ్డి అందజేశారు.

## శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దాసరి ఉష



**విశాలభారతి - సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణం జోహార్ నగర్ లోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో చతుర్ధశ 14వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దాసరి ఉష నీ ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, సుల్తానాబాద్ మండల కార్యదర్శి క్యాదాసి రమేష్, గోలీ శ్రీనివాస్, కరట్లపల్లి రజినీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు,బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలి

**తొర్రూరు- విశాలభారతి :** వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలని తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని రామ ఉపేందర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులు మాట్లాడుతూ.... కొన్ని సంవత్సరాలుగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తూ... అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయడం అభినందనీయమని, అలాగే ఇంకొంతమంది వర్కింగ్ జర్నలిస్టులు 25 మంది మిగిలిపోయారని వారికి కూడా డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేస్తే మరింత సంతోషిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొమ్మనబోయిన యాకయ్య, రామకృష్ణ, బూరుగు శ్రీకాంత్ గౌడ్, ధరావత్ రాజేందర్, వేర్పుల మహేష్, పస్తం సాంబ, పొడగంటి శేఖర్, పెందోట కిషన్ రావు, వీరాంజనేయులు, పున్నం సారయ్య, వేర్పుల మహేందర్, గడల శ్రీనివాస్, పస్తం సైదులు, కొమ్ము దేవేందర్, ఎండీ.అమీర్, కుక్కల కృష్ణ, గూడెల్లి యాకయ్య, దిలీప్, బొచ్చు మురళి, బంధు మహేందర్, కటకం రమేష్, ఉమేష్, వెంకట్ రెడ్డి, పంతం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు చేరాలన్నదే నరేంద్ర మోడీ తాపత్రయం

- **భారత్ ను విశ్వ గురువుగా నిలిపిన వ్యక్తి మోడీ**
- **మన విద్యార్థుల కోసం రష్యా ఇబ్రహీం యుద్ధాన్ని ఆపిన ఘనత మోడీ గారిది**
- **తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో లిక్కర్ స్కాములో తాకట్టు పెట్టిన ఘనత కేసీఆర్ కుటుంబానిది**



**జహీరాబాద్- విశాల భారతి** జహీరాబాద్ జన సంపర్క్ అభియాన్ లో మోడీ తొమ్మిదేళ్ల పాలనపై మాట్లాడిన సంగప్పభారతదేశాన్ని ప్రపంచంలో ఒక గురువుగా నిలిపిన మహా వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప అన్నారు. ప్రపంచదేశాల ప్రధానులు దేశ ప్రధాని మోడీ గారికి పాదాభివందనం చేస్తున్నారు అంటే దేశనికి గర్వకారణమని సంగప్ప పేర్కొన్నారు.

మోడీ 9 ఏళ్ల పాలన సందర్భంగా జన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో ఏర్పాటు చేసిన సంయుక్త మోర్చా సమేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగప్ప మోడీ చేసిన అభివృద్ధిని వివరించారు .ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించాలని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో బండి సంజయ్ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రం లో ఏర్పడటం పక్కా అని అన్నారు. మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్రంలో రాకుండా కేసీఆర్ అడ్డుకుంటున్నారని సంగప్ప మండిపడ్డారు. ఫసల్ భీమా యోజన లాంటి పథకం లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ కింది స్థాయి నుంచి రావడం వల్ల ఆయనకు పేద ప్రజల కష్టాలు తెలుసని, అందుకే వారి అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాల్ని చేపట్టారని సంఘపు వివరించారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5 లక్షల ఆరోగ్య భీమా పేదలు, మధ్యతరగతి వాళ్ళని కాపాడుతోందని ఆయన చెప్పారు. 80 కోట్ల మందికి మూడేళ్లుగా గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచిత బియ్యం ఇస్తున్నారని అన్నారు. 220 కోట్ల కోవిడ్ వ్యాక్సిన్ డోసులు వేసి భారత్ కరోనా నుంచి మోడీ కాపాడారని చెప్పారు. ప్రపంచంలోనే ఇది అత్యధిక డోసులని ఆయన పేర్కొన్నారు. ఈ తొమ్మిదేళ్లలో వ్యవసాయ బడ్జెట్ను రూ.21,933 కోట్ల నుంచి రూ.1,25,036 కోట్లకు పెంచారని అని చెప్పారు.

రైతు ఆదాయం రెట్టింపు లక్ష్యంగా మోడీ గారు పనిచేస్తున్నారని, ప్రతి ఏటా మద్దతు ధరలు పెంచుతున్నారని ఆయన వివరించారు. ఎరువులపైనే ప్రతి ఎకరాకు రూ 24 వేల సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, యూరియా, డిఎపి, ఎన్పికే బస్తాలపై భారీగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని గణాంకాలతో సహ సంగప్ప వివరించారు. కేసీఆర్ కేవలం రూ 10 వేల రైతుబంధు ఇచ్చి తానే గొప్ప అనుకుంటున్నాడని, మోడీ 24 వేల ఎరువుల సబ్సిడీ రూ 6 వేలు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ఇస్తున్న విషయాన్ని రైతులకు తెలుసని సంగప్ప వివరించారు. దేశంలో ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు నిర్మించాలన్న ఉద్దేశంతో ఇప్పటికే రెండున్నర కోట్ల్ పీఎం అవాస్ యోజన ఇల్లు ఇచ్చారని అయన చెప్పారు. తెలంగాణలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి తాము అధికారంలోకి రాగానే ఇల్లు నిర్మించి ఇస్తామని బండి సంజయ్ కుమార్ చెప్పిన విషయాన్ని సంగప్ప గుర్తు చేశారు. ప్రతి మహిళలకు గౌరవం కల్పించాలని దేశంలో 11.3 కోట్ల మరుగుదొడ్లు నిర్మించారని గుర్తు చేశారు. జాతీయ రహదారులు దేశ ఆర్థిక గమనాన్ని ఏ విధంగా మారుస్తున్నాయో సంగప్ప స్పష్టంగా వివరించారు. సంగారెడ్డి నాందేడ ఎన్ హెచ్ 161 నిర్మాణంతో నారాయణఖేడ్, అందోల్ నియోజకవర్గం ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయో ఆయన వివరించారు. కాంగ్రెస్ హయాంలో రోజుకు ఐదు కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణం జరిగితే, నేడు 36 కిలోమీటర్ల మేర ప్రతిరోజు రహదారుల నిర్మాణం జరుగుతుందని అయన చెప్పారు. తెలంగాణలో గతంలో 2500 కి.మీ జాతీయ రహదారుల ఉంటే నేడు రూ.1.10 లక్ష కోట్లతో ఐదు వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతుందని ఆయన వివరించారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు, రైతు వేదికలు, వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు లాంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని సంగప్ప అన్నారు. మోడీ ప్రధాని అయ్యాక భారత కీర్తిని ప్రపంచంలో గొప్పగా విస్తరించారని నేడు ఏ దేశం పోయిన భారత్ అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని సంగప్ప చెప్పారు.విదేశాలకు వెళ్ళినప్పుడు అక్కడి ప్రధానులు మోడీకి పాదాభి వందనం చేస్తుంటే ఆయనపై వారికి ఎంత గౌరవం ఉందో అర్థం చేసుకోవాలని సంగప్ప అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలోని పల్లె పల్లెల్లో బెల్టుషాపులు పెట్టి గ్రామాలను యువకులను మత్తుకు బానిస చేస్తుందనీ సంగప్ప దుయ్యబట్టారు. బీజేపీ కర్యకర్తలు అందరూ గ్రామ గ్రామాన కేసీఆర్ చేస్తున్న అక్రమాలను జనంలో బట్ట బయలు చేయాలని పిలుపునిచ్చారు. 9ఏళ్ల మోడీ పాలనపై జనం లో మంచి స్పందన ఉందని, దీన్ని మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని సంగప్ప బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సమావేశం లో బిజెపి సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథ్, జహీరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ డా.రవి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు సుధీర్ కుమార్, రామచంద్రం రాజనర్సింహ, మల్లికార్జున్ పటేల్, అశోక్, సుధీర్ భండారు, జ్యోతి, అనిత పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో జరుగుతున్న ఆత్మహత్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- **ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్**

**మేడిపల్లి విశాల భారతి :జూన్: 13** తెలంగాణ రాష్టం లో నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో జరుగుతున్న ఆత్మహత్యల పై విచారణ చేసి వారి పై చర్యలు తీసుకోవడం లో ఇంటర్ బోర్డు,ప్రభుత్వం పూర్తిగా విపలం అయిందని ఈరోజు బాచుపల్లి నారాయణ కళాశాలలో విద్యార్థిని వంశీక ఆత్మహత్యకు ముమ్మాటికీ కళాశాల వారే బాధ్యులని వారిని అరెస్ట్ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు మంగళవారం బాచుపల్లి లోని నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థిని వంశికా భవనం పై నుంచి దూకి ఆత్మహత్యచేసుకోగ ఏఐఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల వద్దకు వెళ్లి తల్లితండ్రులతో కలిసి ఆందోళన చేయడం జరిగింది కళాశాల లోనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ బాచుపల్లి నారాయణ కళాశాలలో విద్యార్థిని వంశీక ఆత్మహత్యకు ముమ్మాటికీ కళాశాల వారే బాధ్యులని కళాశాల సీసీ ఫుటేజ్ లను బయటపెట్టాలని విద్యాసంవత్సరం ప్రారంభం అయి 10రోజులు గడువక ముందే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందంటే వారి వేధింపులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవాలని నారాయణ, శ్రీ చైతన్య కళాశాలలకు ఇంటర్ బోర్డు అధికారులు వత్తాసు పలుకుతున్నారని కళాశాల లోనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుగా ఉన్నారంటేనే వారి తప్పు తెలుస్తుందని నిత్యం నారాయణ ,శ్రీ చైతన్య కళాశాలల్లో ఆత్మహత్యలు జరుగుతున్న ఎందుకు వాటిని సీజ్ చేయడం లేదో ప్రభుత్వం చెప్పాలని నారాయణ, శ్రీ చైతన్య కళాశాలల్లో జరుగుతున్న ఆత్మహత్యలపై ప్రభుత్వం విచారణ జరిపించి వాటిని సీజ్ చేయాలని నారాయణ యాజమాన్యన్ని అరెస్ట్ చేయాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశార ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిన బాబు,శివ కుమార్, సందీప్ రెడ్డి ,వరుణ్ ,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు



## మహిళా సంక్షేమ సంబరాల్లో ఎమ్మెల్యే




**ఆర్మూర్, విశాల భారతి** రోజు రోజుకూ మెరుగవుతున్న అతివల జీవన ప్రమాణాలే అభివృద్ధికి కొలమానాలని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఘనంగా కొనసాగుతున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆలూరు మండల కేంద్రంలోని గురడీ రెడ్డి ఫంక్షన్ హాలులో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించిన మహిళా సంక్షేమ సంబరాల్లో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కలకంటి కన్నీరు పెట్టినింట సుఖశాంతులు కొలువుండవన్నారు.సృష్టికర్త బ్రహ్మను కన్నది కూడా ఒక అమ్మేనని ఆయన పేర్కొన్నారు. స్త్రీ అంటే ఆదిశక్తి. స్త్రీ అంటే ప్రకృతి. సృష్టికే ప్రతిసృష్టి నిచ్చి సమాజానికి మార్గ నిర్దేశనం చేసే మహిళ తనకు తానే సాటి. అమ్మగా, అక్కగా, చెల్లిగా ఆత్మీయతను అనురాగాన్ని పంచే అమృతమూర్తి మహిళ. 'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత' ఎక్కడైతే స్త్రీలు గౌరవింప బడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారనే స్ఫూర్తిని నిజం చేస్తూ అవని నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో అతివల విజయాలకు హద్దులు లేవు.లోకంలో స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు. మనల్ని కంటిపాపలా కాపాడే 'స్త్రీమూర్తి'ని గౌరవించుకోవడం మన అందరి బాధ్యత. మనమేదైన గొప్ప పని చేస్తే హీరోలు అని అంటారు. అలాంటి మన విజయం వెనుక స్త్రీ శక్తి లేకుంటే జీరోలమవుతాం. బతుకంతా జీవచ్ఛవమైభంగపడిన మహిళల బంధనాలనుతెంచింది మన తెలంగాణ ప్రభుత్వం.వారికి బంగారు భవితవ్యంఇవ్వడానికి మహిళా మా తల్లులను ముందుకు నడిపిస్తున్న దమ్మున్న సీఎం కేసీఆర్ మహిళాభ్యుదయానికి తెలంగాణ పుట్టిల్లు.తెలంగాణలో మహిళలే మహారాణులు.కేసీఆర్ పాలనలో మహిళల పేరుతోనే అత్యధిక పథకాలు అమలవుతున్నాయి.సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు అని జీవన్ రెడ్డి చెప్పారు. మహిళలకు సత్కారం, పట్టు చీరెల పంపిణీ

ఈ సందర్భంగా వివిధ రంగాలలో అద్భుతమైన ప్రతిభ కనపరుస్తున్న మహిళలను ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఆయన సతీమణి రజితా రెడ్డి కలిసి ఘనంగా సన్మానించారు. మహిళలందరికీ పట్టుచీరెలు పెట్టి వారి ఆశీస్సులు తీసుకున్నారు. మహిళా సంక్షేమ సంబురాలలో పాల్గొన్న వేలాదిమంది మహిళలకు విందు భోజనం ఏర్పాటు చేశారు. జీవన్ రెడ్డి దంపతులు స్వయంగా వారికి భోజనాలు వడ్డించారు.ఈ కార్యక్రమంలో జడ్పిచైర్మన్ విఠల్ రావు, మున్సిపల్ చైర్మన్ పండిత్ వినితా పవన్, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజితా రెడ్డి, జడ్పిటిసి సంతోష్, ఆర్మూర్ ఎంపిపి పస్క నర్సయ్య, వైస్ ఎంపిపి చిన్నారెడ్డి, మాక్లూర్ ఎంపిపి మాస్త ప్రభాకర్, వైస్ ఎంపిపి సుక్కి సుధాకర్, గ్రామ సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఎంపిటీసి మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్, నందిపేట్, మాక్లూర్ మండలాల అధ్యక్షులు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, మచ్చర్ల సాగర్, సత్యనారాయణ, అధికారులతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలి

**కోదాడ - విశాలభారతి :** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేటర్ పాఠశాలలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఫీజులో 50% రాయితీ ఇవ్వాలని ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడ ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ సలీం షరీఫ్ కు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఫీజు రాయితీ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన కోదాడ పట్టణంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఫీజు రాయితీ విషయంలో ఎంఈఓ ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలకు రాయితీ అమలు చేయాలని ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. స్పందించిన ఎంఈఓ సలీం షరీఫ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విలేకరులు చెరుపల్లి శ్రీకాంత్, చింతలపాటి సురేష్, నూకపంగు గోపాల కృష్ణ, తమలపాకుల లక్ష్మీనారాయణ, చీమ శేఖర్, శివదాసు శ్రీహరి, వీరబాబు, వెంకన్న, మైముద్, నజీర్, శ్రీను, ఉపేందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# మహిళా సంక్షేమంలో ఆదర్శం తెలంగాణ రాష్ట్రం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఉత్తమ మహిళా ఉద్యోగులు, మహిళా ప్రజా ప్రతినిధులకు సన్మానం
- అంగరంగ వైభవంగా తెలంగాణ మహిళ దినోత్సవ వేడుకలు

**పటాన్ చెరు-విశాలభారతి** మహిళలకు సాధికారికత కల్పించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 12వ రోజైన మంగళవారం జిన్నారం మండలం మాదారం గ్రామంలోని ప్రవేటు ఫంక్షన్ హాల్లో నియోజకవర్గస్థాయి తెలంగాణ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి మహిళలు, మహిళా ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో తరలి రావడంతో మాదారం గ్రామం మహిళల మయంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు కోలాటం, బతుకమ్మలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నారని తెలిపారు. ప్రధానంగా స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంతోపాటు, పారిశ్రామిక రంగంలోనూ పూర్తిస్థాయిలో ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. దీని మూలంగా మహిళలు ఇప్పుడు విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలతో పాటు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, కళా సాంస్కృతిక , సేవా విభాగాలి, విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక విషయాలలో పురుషులకు దీటుగా దూసుకెళ్తున్నారని తెలిపారు. ప్రతి జిల్లాలో సఖి మరియు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి లైంగిక, గృహ హింసకు గురైన బాధితులకు అండగా నిలుస్తూ వారికి సత్వర న్యాయం అందిస్తోందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ప్రవేశపెట్టిన అనంతరం బాల్య వివాహాలు పూర్తిస్థాయిలో తగ్గుముఖం పట్టాయని అన్నారు. గర్భిణీ స్త్రీలతో పాటు పుట్టిన పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య లక్ష్మి మహిళలకు వరంగా మారిందని అన్నారు. ఈ సందర్భంగా పటాన్ చెరు మండలం చిట్కుల్ గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన నృత్య రూపకం అందరినీ అలరించింది. మెరుగైన ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులకు ఎమ్మెల్యే జిఎంఆర్ 10 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు దేవానందం, సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి, సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, రవీందర్ గౌడ్, జెడ్పీటీసీలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు రోజా బాల్ రెడ్డి, లలిత సోమిరెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, మహిళా ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, మహిళలు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అండూరులో అదిరిన బోనాల ఉత్సవాలు

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ప్రజలు
- దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**పటాన్ చెరు-విశాలభారతి** జిన్నారం మండల పరిధిలోని అందూరు గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవం కన్నుల పండువగా సాగింది. ఒగ్గు కళాకారుల నృత్యాలు, డబ్బు చప్పుళ్ళు, కోలాటం, నృత్యాలతో గ్రామస్తులు, గ్రామ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. గ్రామ ముఖద్వారం నుండి దేవాలయం వరకు అడుగడుగునా తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోనాల పండుగ సందర్భంగా ఆత్మీయ స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభిమానంతోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని తెలిపారు. ప్రతి మనిషి కష్టనష్టాల్లో



అండగా ఉంటూ వారికి మేమున్నామంటూ భరోసా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ ఖదీర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు

- అమ్మవారికి 'నీలం మధు' ప్రత్యేక పూజలు
- యువ నేతకు ఘన స్వాగతం పలికిన యువకులు

**పటాన్ చెరు-విశాలభారతి** జిన్నారం మండలం అందూరు గ్రామంలో మంగళవారం పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు. పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. బోనాలకు విచ్చేసిన నీలం మధుకు జాతర నిర్వాహకులు, యువకులు ఘనంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆయనకు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నీలాంబరి మాట్లాడుతూ జాతకాలు తెలంగాణ సంప్రదాయాలకు ప్రతికలని చెప్పారు. పండుగలకు ఉత్సవాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో తెలంగాణలో



మరోసారి గులాబీ జెండా ఎగిరి మూడవసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నారని చెప్పారు. పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని, అంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరినట్టు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి గౌడ్, వార్డు సభ్యులు రాహుల అంజి, శ్యామ్, రాములు, నాగరాజు, నాయకులు కుంటి దుర్గయ్య, యాదగిరి, దుర్గయ్య, శివ,పోచయ్య, శ్రీను, మహేష్, బాలకృష్ణ, ఆనంద్, దయాకర్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# శుభాకాంక్షలు మేడం..

**- మేయర్ విజయలక్ష్మిని కలిసిన కార్పొరేటర్లు సింధు, పుష్ప**

**పటాన్ చెరు-విశాలభారతి** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ జిహెచ్ఎంసి లో ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ కార్పొరేటర్లతో ప్రగతిభవన్ లో సమావేశం అయ్యారు. రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్, భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సమావేశానికి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా గోదావరి అంజిరెడ్డి

**- పార్టీ నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తా**

**పటాన్ చెరు-విశాలభారతి** బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రాపురం పట్టణానికి చెందిన గోదావరి అంజిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, సహకరించిన జాతీయ, రాష్ట్ర నాయకులకు, జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియచేస్తు, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లాలోని అన్ని నియో



జకవర్గాల్లో బీజేపి విజయమే లక్ష్యంగా పని చేస్తానని గోదావరి అంజిరెడ్డి తెలిపారు.

# సమస్యలతో స్వాగతం పలికిన ప్రభుత్వ పాఠశాలలు

**విశాల భారతి - భద్రాచలం:** జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ విద్యను నీరు కార్చే విధంగా వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ హెచ్చరించింది. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే రాష్ట్రంలో విద్యార్థులు నూతన ఉత్తేజం తోటి పాఠశాలలకు వస్తున్నారు కానీ విద్యార్థులు రాగానే పాఠశాలలు మాత్రం చంద్రవంతరంగా సమస్యలతో నిండిపోయి ఉన్నాయి వాటిని పరిష్కారం చేయకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు తీరు సరైంది కాదని అన్నారు. కనీసం ప్రభుత్వ పాఠశాలలను శుభ్రం చేయకుండా మౌలిక సదుపాయాలు కల్పించకుండా విద్యార్థులు తెరిచి విద్యార్థులను చెత్తలోని కూర్చోబెడుతున్నారు. విరిగిన చెట్లు కూలిన గోడల మధ్య విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారు. వారికి సరైన వసతులు కల్పించకుండా విద్యా బోధనలు నేర్పడం అంటే వారిని చదువుల నుండి దూరం చేయడమే తప్ప మరొకటి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు ఆఫీసులకే పరిమితమై ప్రభుత్వ పాఠ



శాలలను ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదు తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పాఠశాలల పరిశుద్ధ కార్యక్రమాన్ని కూడా జిల్లావ్యాప్తంగా చేపట్టాలని అన్నారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.





# బంచరాయితండలో చినుకు పడితే చిత్తడే

**మహబూబాబాద్ - విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామపంచాయతీ పరిధిలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఎన్నిసార్లు ఎంపీడీవో గారికి మొరపెట్టుకున్న సమస్య పరిష్కరించడంలో విఫలం. నాణ్యత లేని సిసి రోడ్లు వేసి గ్రామ ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని బానోత్ దేవేందర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బానోత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ .. సర్పంచ్ గత నాలుగు సంవత్సరాలుగా చేస్తున్న హరితహారం కార్యక్రమంలో వేసిన చెట్లు అన్ని ఎటుపాయే అని ప్రశ్నించారు. గత 30 రోజుల నుండి బంచరాయితండ తండ గ్రామపంచాయతీలో రోజురోజుకీ సమస్యలు ఎక్కువ అవుతున్నాయని కొరవి మండలం ఎంపీడీవో గారికి సమస్యల పత్రం అందజేసిన ఇప్పటిదాకా కొరవి మండలం ఎంపీడీవో గారు బంచరాయితండాలో సమస్యలు విచారణ చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. కురవి మండలం ఎంపీడీవో గారు బంచరాయి తండ పై సవితి తల్లి ప్రేమ ఎందుకు చూపిస్తున్నారో అన్నారు. లేక ఎంపీడీవో గారికి తండా సమస్యలపై పరిష్కరించడం చేతకావడం లేదా అని గ్రామస్తులు విమర్శించారు. బంచరాయితండలో సిసి రోడ్లు వేసిన కూడా ఇప్పటిదాకా సైడ్ లో మట్టి వేయకపోవడం సరి కాదన్నారు. బంచరాయితండ లో అసలు గ్రామసభలు తుతూ మంత్రంగా జరుగుతున్నాయని గ్రామసభలు నిర్వహించే ముందు గ్రామస్తులకు ఎవరికి సమాచారం ఇవ్వడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ హరితహారం పేర ఇంత చెట్లు నాటారు. ఎంత పైకం తిన్నారో కూడా లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. హరితహారం పేరా తోవించిన గుంటలు ఎక్కడ వేసిన గొంగడిల అక్కడే ఉన్నాయని మండిపడ్డారు. తక్షణమే సర్పంచ్ శరత్ పై సమగ్రహ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనియెడల ఎంపీడీవో ఆఫీస్ ఎదుట భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని పూనుకుంటామని హెచ్చరించారు.




# గ్రూప్4 పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్ శ్రీనివాస్

**చిట్యాల విశాలభారతి** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న గ్రూప్ 4 అభ్యర్థుల పరీక్షల నిర్వహణకు సంబంధించిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేటాయించిన పరీక్షా కేంద్రాన్నిచిట్యాల తాహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ సందర్శించారు. త్వరలో జరగనున్న గ్రూప్4 అభ్యర్థుల పరీక్షల నిర్వహణకు సంబంధించి పాఠశాలలో ఉన్న పరీక్షా కేంద్రం లో గల మౌలిక వసతులను , భద్రతా ప్రమాణాలను తహసిల్దార్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ వారు పాఠశాలలో ఏర్పాటుచేసిన ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డు సిస్టం పనితీరును కూడా మండల తాహసిల్దార్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# ఉప్పల్ భగాయత్‌లో అమ్మకానికి ప్లాట్లు.. మూడో దశలో 63 ప్లాట్ల వేలం

నగరం నడిబొడ్డున హెచ్ఎండీఏ అభివృద్ధి చేసిన ఉప్పల్ భగాయత్ మూడో దశలో ప్లాట్ల అమ్మకాలకు మంగళవారం ప్రి బిడ్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం 63 ప్లాట్లకు ఆన్‌లైన్ వేలం ద్వారా అమ్మకాలు చేయనున్నారు. ఇవన్నీ మల్టి పర్పస్ యూస్ జోన్ కింద ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. 323 చదరపు గజాల నుంచి 9,873 చదరపు గజాల వరకు స్థలాలు ఉన్నట్లు హెచ్ఎండీఏ సెక్రటరీ చంద్రయ్య వెల్లడించారు. ప్రి బిడ్ సమావేశానికి పాల్గొన్న ఔత్సాహిక వేత్తల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ గంగాధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరికృష్ణ పాల్గొన్నారు.



# కుసుమ ఆత్మ శాంతించాలని కొవ్వొత్తుల ర్యాలీ

**వాజేడు - విశాలభారతి:** ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ ఇటీవల గుండెపోటుతో హఠాత్ మరణం పొందిన విషయం విధేయతమే వారి ఆత్మ శాంతించాలని వాజేడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 8 గంటల సమయంలో వాజేడు మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి కుసుమ జగదీష్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు వారి ఆత్మ శాంతించాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టి కుసుమ జగదీష్ చిత్రపటం వద్ద జెడి అనే అక్షరాలను కొవ్వొత్తులతో రూపొందించి జోహార్లు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతిన భూనారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చెన్నం ఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముడిగ తిరుపతి వాజేడు ఎంపీటీసీ రమణ బాబు ఆత్మా డైరెక్టర్ గార నాగార్జున్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దత్తుల బాబు ఉప సర్పంచ్ కల్లూరి సతీష్ చెన్నం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# వారాహి యాత్రకు షెడ్యూల్ ఇదే.. పేరు డిక్లేర్ చేసిన జనసేనాని

జనసేనాని పవన్ కల్యాణ్ వారాహి యాత్రకు సర్వం సిద్ధమైంది. జూన్ 14 నుంచి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో 11 నియోజకవర్గాల్లో పవన్ యాత్ర కొనసాగనుంది. కాగా, పవన్ కల్యాణ్ తన యాత్రకు నేడు నామకరణం చేశారు. ప్రత్యేకంగా రూపొందించిన వారాహి వాహనంలో తాను చేస్తున్న యాత్రకు "జనసేన వారాహి విజయ యాత్ర" అని పేరు పెట్టారు. రేపు అన్నవరం సత్యదేవుని దర్శనం అనంతరం పవన్ రాజకీయ యాత్ర లాంఛనంగా ప్రారంభం కానుంది.పవన్ యాత్రకు సంబంధించిన షెడ్యూల్ ను జనసేన పార్టీ ఇప్పటికే విడుదల చేసింది. పలు నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ వారాహి యాత్రతో పాటు, సభలు కూడా నిర్వహించనున్నారు. కాగా, పవన్ కల్యాణ్ వారాహి యాత్రలో ప్రత్యేక అంబులెన్స్ ను కూడా తీసుకువస్తున్నారు. దీనిపేరు జన హిత. ఇందులో తగిన వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
బుధవారం,
14 జూన్ 2023,
హైదరాబాద్
CINEMA

## ఓటీటీలో స్ట్రీమింగ్‌కు సిద్ధమైన మళ్ళీ పెళ్లి..!

సీనియర్ హీరో నరేష్, పవిత్రా లోకేష్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'మళ్ళీ పెళ్లి'. గత కొంతకాలంగా వీరిద్దరి జీవితాల్లో జరిగిన సంఘటనల ఆధారంగా దర్శకుడు ఎం.ఎస్ రాజు ఈ మూవీని తెరకెక్కించాడు. టీజర్స్, ట్రైలర్‌తో ఈ చిత్రం ప్రేక్షకుల్లో మంచి అంచానాలు ఏర్పరిచింది. కానీ ఎగ్జైట్‌మెంట్‌ను థియేటర్లలో ప్రేక్షకులకు అందించడంతో విఫలం కావడంతో డిజాస్టర్‌గా మిగిలింది. రొటీన్ స్టోరీ కావడంతో ప్రేక్షకుల్ని మెప్పించలేకపోయింది. దీంతో ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యేందుకు సిద్ధమైంది. ఈ నెలలోనే ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. ఈ మూవీ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫార్మ్ అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకొగా.. ఈ నెల 24 లేదా 25 తేదీల్లో స్ట్రీమింగ్‌కు రానున్నట్లు తెలుస్తోంది. తెలుగుతో పాటు కన్నడలో కూడా ఒకే రోజు ఓటీటీలో విడుదలకాబోతున్నట్లు సమాచారం. నరేష్, పవిత్రా లోకేష్ జంటకు టాలీవుడ్‌లో ఉన్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకొని దాదాపు రెండు కోట్లకు ఈ మూవీ ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ సంస్థ దక్కించుకొన్నట్లు సమాచారం. ఈ సినిమాలో శరత్‌బాబు, వనిత విజయ్‌కుమార్, జయసుధర ప్రధాన పాత్రల్ని పోషించారు.



## విజయ్‌తో రిలేషన్‌షిప్ కన్ఫర్మ్ చేసిన తమన్నా..

మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో డేటింగ్ చేస్తున్నట్లు వార్తలు నెట్టింట జోరుగా వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అయితే దీనిపై అఫిషియల్ స్టేట్మెంట్ ఇవ్వనప్పటికీ వీళ్లిద్దరూ తరచూ జంటగా కనిపిస్తుండటం ఈ వార్తలకు బలం చేకూరినట్టయింది. ఇక దీనిపై ఇప్పటివరకు క్లారిటీ ఇవ్వని మిల్కీ బ్యూటీ.. ఈ సారి తెగించేసింది. తాజా ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చేసింది. కేవలం కోస్టార్స్ కావడం వల్లే అట్రాక్ట్ కాగలరని తాను అనుకోవట్లేదన్న ఈ బ్యూటీ.. నిజంగా ఒకరి కోసం పడిపోతే, ఏదైనా ఫీలింగ్ అనుభవిస్తే అది ఖచ్చితంగా వ్యక్తిగతమని పేర్కొంది. దానికి, ప్రొఫెషనల్ వర్క్‌కు సంబంధం లేదని తెలిపింది. కాగా 'లస్ట్ స్టోరీస్ 2' సెట్స్‌లోనే వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించిందా? అనే ప్రశ్నకు తమన్నా ఎస్ చెప్పింది. ఈ మేరకు విజయ్ గురించి చెప్పుకొచ్చింది. 'నేను నిజంగా ఎదురుచూసినటువంటి వ్యక్తి విజయ్. మా మధ్య రిలేషన్ చాలా ఆర్గానికల్‌గా పుట్టింది. ఇండియాలో ఒక స్త్రీ పార్ట్‌నర్ కోసం ఫిజికల్‌గా మరొక చోటుకు వెళ్లాల్సి ఉంటుంది. లేదా ఆ వ్యక్తి అవగాహనకు ఉపయోగపడేలా అనేక పనులు చేయాల్సి ఉంటుంది. కానీ నేను మాత్రం నా కోసం ఒక ప్రపంచాన్ని సృష్టించుకున్నాను. నేనేం చేయకుండానే ఆ ప్రపంచాన్ని అర్థం చేసుకున్న వ్యక్తి విజయ్. అతనే నా హ్యాపీ ప్లేస్'అంటూ చెప్పుకొచ్చింది. దీంతో సినీ ఇండస్ట్రీలో మరో జంట ఏకమవ్వనున్నట్లు క్లారిటీ వచ్చేసింది. కాగా తమన్నా ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న 'భోళా శంకర్'లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ ఆగస్టు 11న విడుదల కానుంది. అలాగే తమిళ్ సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు జంటగా కూడా 'జైలర్'చిత్రంలో కనిపించనుంది.



## తెలంగాణలో ఆదిపురుష్ మూవీ టికెట్ల ధర పెంపు..!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, కృతి సనన్ హీరోయిన్‌గా నటిస్తున్న లేటెస్ట్ భారీ బడ్జెట్ మూవీ 'ఆదిపురుష్'. బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్ డైరెక్షన్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. ఇక ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ ప్రేక్షకుల్లో ఊహించని అంచనాలు పెంచేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమాను థియేటర్లలో చూసేందుకు ప్రేక్షకాభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సినీ ప్రేక్షకులకు షాకిచ్చింది. ఈ మూవీ టికెట్ల ధరను పెంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు జూన్ 13న జీవో జారీ చేసింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.50 పెంచుకోవచ్చని జీవోలో తెలిపింది. అయితే ఈ పెంపు రిలీజ్ తేదీ నుంచి తొలి మూడు రోజులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది. కాగా ఆదిపురుష్ మూవీ వచ్చే శుక్రవారం జూన్ 16న రిలీజ్ కానున్న విషయం తెలిసిందే. ఆ రోజు నుంచి మూడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో టికెట్ రూ.50 పెంచుకోవచ్చు. ఇక రిలీజ్ రోజు ఆరు షోలకు కూడా అనుమతి ఇచ్చారు. ఆ రోజు ఉదయం 4 గంటల నుంచే ప్రత్యేక షోలు వేయనున్నారు. ఈ మూవీ తెలుగుతోపాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో రిలీజ్ కానుంది. ఈ సినిమా టికెట్లను కొందరు హీరోగా భారీగా కొనుగోలు చేస్తూ ఉచితంగా పంచి పెడుతున్న సంగతి తెలిసిందే. ఇలా ఫ్రీగా పంచి పెట్టే టికెట్లు ఇప్పటికి లక్షన్నర అయినట్లు అంచనా వేస్తున్నారు. వీటి ద్వారా రూ.3 కోట్ల వరకూ వచ్చినట్లు తెలుస్తోంది.



## రష్యాలో రికార్డు స్థాయిలో పఠాన్ రిలీజ్..!

బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటించిన 'పఠాన్' బాక్సాఫీసు వద్ద భారీ కలెక్షన్స్‌ను కొల్లగొట్టింది. ఊహించని రేంజ్‌లో కనీ వినీ ఎరుగని రీతిలో దూసుకుపోయింది. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో తెరకెక్కించి విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకున్నాడు. ఈ చిత్రంతో బాలీవుడ్ ఇండస్ట్రీకి పూర్వ అనుభవం వచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు. కంబ్యాక్‌గా నిలిచిన ఈ చిత్రం బాలీవుడ్ హిస్టరీలోనే భారీ హిట్ అయ్యింది. అంతేకాకుండా ఈ ఏడాది ఫస్ట్ రూ. 1000 కోట్ల గ్రాసర్‌గా కూడా నిలిచింది. ఇక ఈ భారీ హిట్‌ని వరల్డ్ వైడ్‌గా మరింత స్థాయిలో రిలీజ్ చేయడానికి సిద్ధమయ్యారు. ముఖ్యంగా రష్యా సహా పలు కామన్వెల్త్ దేశాల్లో ఈ చిత్రం ఇప్పుడు రికార్డు స్థాయిలో రిలీజ్ కాబోతుంది. జూలై 13న ఈ చిత్రం రష్యాలో ఏకంగా 3000 స్క్రీన్స్‌కి పైగా రిలీజ్ కాబోతున్నట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ చిత్రం మరో సెన్సేషనల్ రిలీజ్‌కి రాబోతుంది అని చెప్పాలి.



## పవన్ కోసం పవర్ ఫుల్ ఇంట్రో లోడింగ్..!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు. అందులో యంగ్ దర్శకుడు సుజీత్‌తో 'ఓజీ' మూవీ చేస్తున్నాడు. పవన్ ఫ్యాన్స్ అందరూ ప్రస్తుతం ఒజీ నామమే జపం చేస్తున్నారు. ఒక్క ప్రీ లుక్ పోస్టర్‌తోనే సినిమాపై తిరుగులేని హైప్ వచ్చింది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీలో పవన్ మూడు విభిన్న వేరియేషన్స్‌లో కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. కాగా ఈ సినిమాకు సంబంధించి పోస్టర్స్, పవన్ స్టిల్స్ రిలీజై క్షణాల్లో వైరల్ అయ్యాయి. తాజాగా అలాంటిదే ఓ క్రేజీ న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో పవన్ కోసం సుజీత్ పవర్ ఫుల్ ఇంట్రో ప్లాన్ చేస్తున్నాడట. ఇప్పటివరకు పవన్ సినిమాల్లో అలాంటి ఇంట్రో లేదని టాక్. కాగా దానిపై ఇప్పటికే కసరత్తులు కూడా స్టార్ట్ చేశాడట సుజీత్. ఇక ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో 'ఖైదీ'ఫేమ్ అర్జున్ దాస్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. 'ఆర్‌ఆర్‌ఆర్'వంటి ఇండస్ట్రీ హిట్‌ను నిర్మించిన డీవివి దానయ్య ఈ సినిమాకు ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇక ఈ ఏడాది చివరి కల్లా టాకీ పార్ట్ పూర్తి చేసి వచ్చే ఏడాది ప్రథమార్థంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట.

